వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 344 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | జూన్ 2025 | వెల : రూ 10/-

## స్కూల్స్,కాలేజీల్లో డ్రగ్స్ దొరికితే
# యాజమాన్యాలదే బాధ్యత



### ఫీజులు వసూళ్లే కాదు..పిల్లల నడవడిని కట్టడి చేయాల్సిందే



- అవసరమైతే సైకాలజీ ప్రొఫెషనల్స్‌ను నియమించుకోవాలి
- మదక ద్రవ్యాలను అరికట్టే సందర్భంలో కఠిన చర్యలు తప్పవు
- డ్రగ్స్ వ్యతిరేక సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్--ప్రజా స్వేచ్ఛ

స్కూల్స్, కాలేజీల్లో మాదక ద్రవ్యాలు దొరికితే అది టీచర్లదే బాధ్యత అని.. పర్యవేక్షించాల్సిన బాధ్యత యాజమాన్యాలదేనని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యాసంస్థల్లో డ్రగ్స్ దొరికితే యాజమాన్యాలపై కూడా కేసులు పెట్టండని ఆదేశిస్తున్నానని సీఎం రేవంత్ అన్నారు. ఫీజులు తీసుకుంటాం.. బాధ్యత తీసుకోం అంటే కుదరదని హెచ్చరించారు. బిహేవియరల్ ఛేంజెస్ గురించి చెప్పే సైకాలజీ -మిగతా 3 లో





## పార్లమెంట్ ఎప్పటికీ సుప్రీం కాదు

- దేశంలో ప్రజాస్వామ్యం అత్యుతన్నదమైనది
- భారత సుప్రీం ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ వ్యాఖ్య

ముంబై,

భారత్‌లో రాజ్యాంగమే అత్యున్నతమైందని.. ప్రజాస్వామ్యంలోని మూడు విభాగాలు దాని కిందే పనిచేస్తాయని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయ్ వ్యాఖ్యానించారు. అందరూ అనుకుంటున్నట్లు లేదా భావిస్తున్నట్లు పార్లమెంట్ సుప్రీం కాదన్నారు. ప్రజాస్వామ్యం ఛత్రం కింద పార్లమెంట్ ఒకటని అభిప్రాయపడ్డారు.

-మిగతా 3 లో

## సీఎం రేవంత్ రెడ్డి
# అవినీతి చక్రవర్తి

### పుస్తకం ప్రచురించి పంచుతాం

- కేవలం 18 నెలల్లోనే రూ.2 లక్షల కోట్ల అప్పులు
- తెచ్చిన అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- పోలవరంలో భద్రాచలం మునుగుతున్న స్పందన ఏదీ
- ఎమ్మెల్సీ కవిత ఘాటు విమర్శలు

హైదరాబాద్,--ప్రజా స్వేచ్ఛ

సీఎం రేవంత్ రెడ్డి అవినీతి చక్రవర్తి అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిపై త్వరలోనే పుస్తకం ప్రచురించి రాష్ట్రమంతా పంచుతామన్నారు. గురువారం తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. గతంలో ఒక నాయకుడి కరప్షన్ పై పుస్తకం -మిగతా 3 లో






## తెలంగాణ ఉద్యోగులకు శుభవార్త

- రూ.180.38 కోట్ల మెడికల్ రియంబర్స్‌మెంట్ విడుదల
- దాదాపు 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరట

హైదరాబాద్ -ప్రజా స్వేచ్ఛ

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు భారీ ఊరట లభించింది. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌గా ఉన్న మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులను ప్రస్తుత ప్రభుత్వం క్లియర్ చేసింది. మొత్తంగా రూ.180.38 కోట్ల బిల్లులు విడుదల చేయడం ద్వారా దాదాపు -మిగతా 3 లో



## టూ వీలర్లపై టోల్ ఛార్జీలు

- ఫేక్‌న్యూస్ అని స్పష్టం చేసిన కేంద్రం

న్యూఢిల్లీ,

జాతీయ రహదారులపై ద్విచక్ర వాహనాల నుంచి టోల్ ఫీజు వసూలు చేయాలని కేంద్రం భావిస్తోందంటూ గురువారం ఉదయం నుంచి జాతీయ మీడియాలో వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. ఈ వార్తలపై కేంద్రం తాజాగా స్పందించింది. టూవీలర్స్‌కు టోల్ వసూలు వార్తలను ఖండించింది.ఈ మేరకు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా స్పష్టతనిచ్చింది.

-మిగతా 3 లో




## మరోమూడేళ్లు సీఎం రేవంత్ రెడ్డే

- ఆ తరవాత ఛాన్స్ కోసం నేను ప్రయత్నిస్తా
- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

హైదరాబాద్ -ప్రజా స్వేచ్ఛ

మరోమూడేళ్లు రేవంత్‌రెడ్డే సీఎంగా ఉంటారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ సీఎం పదవిపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఐదేళ్లు మళ్లీ ముఖ్యమంత్రి కావడానికి రేవంత్‌రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. తొమ్మిదేళ్ల తర్వాత సీఎం -మిగతా 3లో

## ఆరేళ్లుగా ఎన్నికల్లో పోటీ చేయని 345 పార్టీలు..

- జాబితా నుంచి తొలగించేందుకు ఈసీ కసరత్తు




న్యూఢిల్లీ: -ప్రజా స్వేచ్ఛ

దేశవ్యాప్తంగా 345 రాజకీయ పార్టీలు ఆరేళ్లుగా ఏ ఎన్నికల్లో కూడా పోటీ చేయలేదు. దీంతో ఆ రాజకీయ పార్టీలను జాబితా నుంచి తొలగించేందుకు ఎన్నికల కమిషన్ (ఈసీ) సిద్ధమైంది. 2019 నుంచి ఆరేళ్లుగా ఒక్క ఎన్నికల్లో అయినా పోటీ చేయాలన్న ముఖ్యమైన షరతును నెరవేర్చడంలో 345 రాజకీయ పార్టీలు విఫలమైనట్లు ఈసీ గురువారం తెలిపింది. ఈ నేపథ్యంలో నమోదైన గుర్తింపు లేని రాజకీయ పార్టీ -మిగతా 3 లో

-మిగతా 3 లో

## ప్రాజెక్టుల నిర్వహణలో సర్కార్ నిర్లక్ష్యం

- జూరాల రోప్ తెగిపోవడమే నిదర్శనం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్-ప్రజా స్వేచ్ఛ

ప్రాజెక్టుల నిర్వహణ కూడా రాకపోవడం వల్లే జూరాల ప్రమాదంలో పడిందని బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. జూరాల రోప్ 9వ నంబర్ గేట్ తెగిపోవడం ప్రభుత్వ నిర్లక్షానికి నిదర్శనం అని అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి ఏటా వరద వస్తుందని తెలిసినా స్పిల్ వే వద్ద మెయింటెనెన్స్ పనులు చేయలేదని, మెయింటెనెన్స్ పనులు చేయించడంలో నిర్లప్తత స్పష్టంగా -మిగతా 3 లో





## జీరో గ్రావిటీకి అలవాటు పడుతున్నా.

- అంతరిక్షం నుంచి శుభాన్షు శుక్లా సందేశం

న్యూఢిల్లీ--ప్రజా స్వేచ్ఛ

భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా రోదసి ప్రయాణం విజయవంతంగా ప్రారంభమైంది. ఫ్లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్‌లో బుధవారం మధ్యాహ్నం 12.01 గంటలకు ప్రయోగించిన -మిగతా 3 లో

# అమర్‌నాథ్ యాత్రపై పహల్గామ్ ఉగ్రదాడి ప్రభావం..

### 10 శాతం తగ్గిన రిజిస్ట్రేషన్లు



శ్రీనగర్:--ప్రజా స్వేచ్ఛ

జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి అమర్‌నాథ్ యాత్రపై ప్రభావం చూపింది. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది అమర్‌నాథ్ యాత్ర రిజిస్ట్రేషన్లు పది శాతం మేర తగ్గాయి. జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా గురువారం ఈ విషయం తెలిపారు. ఈ ఏడాది అమర్‌నాథ్ యాత్ర రిజిస్ట్రేషన్లు 10.19 శాతం మేర తగ్గినట్లు చెప్పారు. ఏప్రిల్ 22కు ముందు పేర్లు నమోదు చేసుకున్న వారు యాత్రలో పాల్గొనడాన్ని మళ్లీ ధృవీకరించుకోవాలని ఆయన కోరారు. 85,000 మందికిపైగా ప్రజలు అమర్‌నాథ్ యాత్ర చేపట్టాలని భావిస్తున్నారని వెల్లడించారు.కాగా, ఏప్రిల్ 22న పహల్గామ్‌లో ఉగ్రదాడి జరుగకముందు 2.36 లక్షల మంది యాత్రికులు అమర్‌నాథ్ యాత్ర కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నారని మనోజ్ సిన్హా తెలిపారు. ఉగ్రదాదుల కాల్పుల్లో 26 మంది పర్యాటకులు మరణించిన తర్వాత రిజిస్ట్రేషన్ నమోదు తగ్గిందన్నారు. అయితే జమ్ముకశ్మీర్ పరిపాలన యంత్రాంగం, భద్రతా దళాలు తీసుకున్న చర్యలు యాత్రికుల్లో విశ్వాసాన్ని పెంచాయని చెప్పారు. దీంతో యాత్ర రిజిస్ట్రేషన్లు మళ్లీ పెరుగుతున్నాయని వివరించారు. మరోవైపు జూలై 3 నుంచి ఆగస్టు 9 వరకు కొనసాగనున్న అమర్‌నాథ్ యాత్ర కోసం పూర్తి భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా తెలిపారు. బేస్ క్యాంపుల వద్ద మూడు అంచెల భద్రత ఉంటుందని చెప్పారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు భద్రతా దళాలు సిద్ధంగా ఉన్నాయని, మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నాయని వివరించారు. ఇతర రాష్ట్రాల్లో హెలికాప్టర్ ప్రమాదాలు, భద్రతా సమస్యలు వంటి అనేక కారణాల వల్ల ఈ ఏడాది అమర్‌నాథ్ యాత్రకు హెలికాప్టర్ సేవలు నిలిపివేసినట్లు వెల్లడించారు.

# ఎయిర్ ఇండియా విమానం రెక్కలో పక్షిగూడు..



అహ్మదాబాద్--ప్రజా స్వేచ్ఛ

అహ్మదాబాద్‌లో విమాన ప్రమాదం అనంతరం దేశీయ ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా తరచూ వార్తల్లో నిలుస్తోంది. ప్రమాదం తర్వాత నుంచి సంస్థకు చెందిన పలు విమానాల్లో సాంకేతిక సమస్యలు వెలుగుచూస్తున్నాయి. తాజాగా ఆ సంస్థ మరోసారి హెడ్‌లైన్స్‌లో నిలిచింది. ముంబై నుంచి బ్యాంకాక్ వెళ్లే ఓ ఎయిర్ ఇండియా విమానం రెక్కలో పక్షి గూడు కలకలం రేపుతోంది.ఎయిర్ ఇండియాకు చెందిన AI2354 విమానం నిన్న ఉదయం ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బ్యాంకాక్ వెళ్లేందుకు రన్‌వేపై సిద్ధంగా ఉంది. ఉదయం 7:45 గంటలకు విమానం బయల్దేరాల్సి ఉంది. అయితే, విమానం రెక్క లోపల పక్షి గూడును ఓ ప్రయాణికుడు గుర్తించి విమాన సిబ్బందికి సమాచారం ఇచ్చాడు. వారు గ్రౌండ్ స్టాఫ్‌కు సమాచారం ఇచ్చారు. వెంటనే సిబ్బంది రన్‌వేపై ఉన్న విమానం వద్దకు వచ్చి వాటిని తొలగించారు. ఈ కారణంగా విమానం దాదాపు మూడు గంటలు ఆలస్యంగా బయల్దేరి వెళ్లింది. విమానం రెక్క నుంచి సిబ్బంది పక్షి గూడును తొలగిస్తున్న వీడియోలు ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్.. ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి



హైదరాబాద్ -ప్రజా స్వేచ్ఛ

ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపుర్ జిల్లాలో మావోయిస్టులు, భద్రతా దళాలకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి చెందినట్లు ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (బస్తర్ రేంజ్) పి. సుందర్‌రాజ్ తెలిపారు. ఈ ఆపరేషన్‌ను జిల్లా రిజర్వ్ గార్డ్స్ నారాయణపూర్, కొండగావ్, స్పెషల్ టాస్క్ ఫోర్స్ సంయుక్తంగా నిర్వహించినట్లు తెలిపారు. బుధవారం సాయంత్రం నుంచి జరుగుతున్న ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మహిళా మావోయిస్టుల మృతదేహాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయన్నారు. ఒక ఇన్సాస్ రైఫిల్‌తో పాటు వైద్య పరికరాలు, ఇతర సామగ్రిని బలగాలు స్వాధీనం చేసుకున్నాయని, ప్రస్తుతం ఆ ప్రాంతంలో సెర్చింగ్ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు తెలిపారు.

# బ్లాక్ బాక్సుల నుంచి డేటా డౌన్‌లోడ్ చేసిన ఏఏఐబీ ల్యాబ్



న్యూఢిల్లీ: -ప్రజా స్వేచ్ఛ

అహ్మదాబాద్‌లో కూలిన ఎయిర్ ఇండియా విమానానికి చెందిన బ్లాక్ బాక్సుల్లో ఉన్న డేటాను అధ్యయనం చేస్తున్నట్లు ఇవాళ కేంద్ర విమానయాన శాఖ వెల్లడించింది. ఈ నేపథ్యంలో పత్రికా ప్రకటన జారీ చేసింది. కాక్‌పిట్ వాయిస్ రికార్డ్స్(సీవీఆర్), ఫ్లయిట్ డేటా రికార్డ్స్(ఎఫ్‌డీఆర్) నుంచి సేకరించిన డేటాను విశ్లేషిస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ముందు ఉండే బ్లాక్ బాక్సు నుంచి క్రాష్ ప్రొటెక్షన్ మాడ్యూల్‌ను సురక్షితంగా రిట్రీవ్ చేసినట్లు తెలిపారు. మెమోరీ మాడ్యూల్‌ను విజయవంతంగా తీశామని, దాంట్లో ఉన్న డేటాను ఏఏఐబీ డౌన్‌లోడ్ చేసినట్లు ప్రభుత్వం చెప్పింది.సీవీఆర్, ఎఫ్‌డీఆర్ డేటా ఆధారంగా.. విమాన దుర్ఘటనకు కారణాలను కనుగొననున్నట్లు ప్రభుత్వం ఓ ప్రకనటలో పేర్కొన్నది. విమానయాన భద్రతకు, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు చేపట్టాల్సిన జాగ్రత్తల గురించి తెలుసుకోనున్నట్లు సివిల్ యేవియేషన్ శాఖ తెలిపింది. ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో(ఏఏఐబీ) .. అహ్మదాబాద్ ప్రమాద ఘటనపై దర్యాప్తు చేపడుతున్నది. ఓ ఇంటి పైకప్పు నుంచి సీవీఆర్, ఎఫ్‌డీఆర్ రికవరీ చేసినట్లు ప్రభుత్వం తెలిపింది. సీవీఆర్‌ను జూన్ 13వ తేదీన , ఎఫ్‌డీఆర్‌ను జూన్ 16వ తేదీన వెలికితీసినట్లు చెప్పారు. అహ్మదాబాద్‌లో సీవీఆర్, ఎఫ్‌డీఆర్ డేటాకు భద్రత కల్పించామని, పోలీసులు, సీసీటీవీ నిఘాలో ఉన్నట్లు ప్రభుత్వం పేర్కొన్నది. పూర్తి భద్రత మధ్య బ్లాక్ బాక్సులను అహ్మదాబాద్ నుంచి ఢిల్లీకి జూన్ 24వ తేదీన తరలించినట్లు తెలిపారు. ఫ్రంట్, రియర్ బ్లాక్ బాక్సులు ప్రస్తుతం ఏఏఐబీ ల్యాబ్‌లో ఉన్నాయి.

# ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం మళ్లీ రావొచ్చేమో



అమెరికా--ప్రజా స్వేచ్ఛ

ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య యుద్ధం ముగిసిన విషయం తెలిసిందే. రెండు దేశాల మధ్య జరిగిన కాల్పుల విరమణ ఒప్పందంతో గత 12 రోజులుగా సాగిన యుద్ధం ముగిసింది. దీంతో పశ్చిమాసియాలో కూడా ఉద్రిక్తతలు కాస్త చల్లారాయి. ఇప్పుడిప్పుడే అన్ని కార్యకలాపాలూ మొదలయ్యాయి. ఇంతలోనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం మళ్లీ రావొచ్చేమో అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. 'ఆ రెండు దేశాలతో నేను మాట్లాడి ఉద్రిక్తతలను పరిష్కరించాను. ప్రస్తుతం ఆ రెండు దేశాలూ అలసిపోయాయి. అవి మళ్లీ యుద్ధాన్ని ప్రారంభిస్తాయా..? అంటే ఏదో ఒకరోజు అది సాధ్యమేనని నేను అనుకుంటున్నా. ఇది త్వరలోనే ప్రారంభం కావొచ్చు కూడా' అని ట్రంప్ వ్యాఖ్యానించారు.ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య గడిచిన 12 రోజులుగా కొనసాగిన యుద్ధానికి కాల్పుల విరమణ ఒప్పందంతో తెరపడింది. ఇరు దేశాల మధ్య సయోధ్య కోసం ఇజ్రాయెల్‌తో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంప్రదింపులు జరిపినప్పటికీ ఇరాన్‌తో కుదరలేదు. దీంతో ట్రంప్ కోరిక మేరకు రంగంలోకి దిగిన ఖతార్.. ఇరాన్‌ను ఒప్పించింది. మొత్తంగా ఖతార్ మధ్యవర్తిత్వం కారణంగానే ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధానికి తెరపడిందని చెప్పొచ్చు. దీంతో 30 లక్షల జనాభా కూడా లేని ఈ పశ్చిమాసియా దేశంపై అందరి దృష్టి పడింది.

# మళ్లీ పాతపాటే పాడిన ట్రంప్..

## భారత్-పాక్ మధ్య యుద్ధాన్ని ఆపింది నేను..

న్యూఢిల్లీ: --ప్రజా స్వేచ్ఛ



భారత్-పాక్ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మళ్లీ పాత పాటే పాడారు. యుద్ధాన్ని ఆపింది తానేనని మరోసారి పునరుద్ఘాటించారు. రెండు దేశాల మధ్య శాంతిని నెలకొల్పేందుకు కృషి చేసినట్లు చెప్పారు. ఒప్పందంలో అమెరికా ప్రమేయం లేదని భారత ప్రధాని నరేంద్రమోదీ స్వయంగా ట్రంప్‌తోనే చెప్పినప్పటికీ అధ్యక్షుడి వైఖరిలో మాత్రం ఎలాంటి మార్పు లేదు. భారత్-పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల పరిష్కారం తన ఘనతే అని పదేపదే ప్రకటించుకుంటున్నారు. తాజాగా ఇరు దేశాల మధ్య వాణిజ్యం నిలిపివేస్తానని హెచ్చరించిన తర్వాతే ఈ యుద్ధం ఆగినట్లు ట్రంప్ తెలిపారు.నెదర్లాండ్స్ జరిగిన నాటో సదస్సులో విలేకరులతో ట్రంప్ మాట్లాడారు. రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం సహా ప్రపంచ వ్యాప్తంగా ఇటీవలే నెలకొన్న సైనిక సంఘర్షణలను ప్రస్తావించారు. అయితే, వాటన్నింటికంటే ముఖ్యమైనది భారత్-పాక్ వివాదం అని తెలిపారు. దాన్ని తాను ముగించగలిగానని చెప్పుకొచ్చారు. 'యుద్ధాలన్నింటిలో అతి ముఖ్యమైనది భారత్-పాక్ అంశం. దాన్ని నేను ఫోన్ కాల్స్‌తోనే ముగించగలిగాను. మీరు ఒకరితో ఒకరు పోరాడితే.. మేం ఎలాంటి వాణిజ్య ఒప్పందం చేసుకోమని చెప్పాను. దీంతో వారు మాతో వాణిజ్య ఒప్పందం కోరుకున్నారు. అందుకే యుద్ధాన్ని ఆపారు' అంటూ ట్రంప్ చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తనకు గొప్ప మిత్రుడు అని ట్రంప్ తెలిపారు. అదే సమయంలో పాకిస్థాన్ జనరల్ అసీమ్ మునీర్ తనను చాలా ఆకట్టుకున్నట్లు ట్రంప్ వ్యాఖ్యానించారు. కాగా, ఈవివాదంపై ప్రధాని మోదీ.. స్వయంగా ట్రంప్‌తో ఫోన్‌లో మాట్లాడిన విషయం తెలిసిందే. మధ్యవర్తిత్వాన్ని భారత్ ఎన్నటికీ అంగీకరించదని స్పష్టం చేశారు. ఇందులో అమెరికా ప్రమేయం లేదని ట్రంప్‌కు తేల్చి చెప్పారు. ఈ విషయాన్ని కేంద్ర విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడించారు. దాదాపు 35 నిమిషాల పాటూ ఇద్దరూ ఫోన్‌లో సంభాషించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా 'ఆపరేషన్ సిందూర్' వివరాలను ట్రంప్‌కు మోదీ వివరించినట్లు తెలిపారు. రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందానికి మిలటరీ స్థాయి చర్చలు జరిగాయన్నారు. ఇతరుల మధ్యవర్తిత్వాన్ని భారత్ ఎన్నటికీ అంగీకరించబోదనే విషయాన్ని అమెరికా అధ్యక్షుడికి మోదీ స్పష్టంగా చెప్పినట్లు మిస్రీ వివరించారు.

# హైకోర్టు సంచలన తీర్పు..

## భార్య సంపాదిస్తున్న భర్త భరణం ఇవ్వాల్సిందే

ముంబయి -ప్రజా స్వేచ్ఛ



భార్య సంపాదిస్తున్నా భర్త ఆమెకు భరణం ఇవ్వాల్సిందేనని బాంబే హైకోర్టు స్పష్టం చేసింది. ఒక మహిళ సంపాదిస్తున్నందున, ఆమె తన జీవన ప్రమాణాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉన్నందున, భర్త నుండి ఆర్థిక సాయం పొందకుండా ఉండకూడదని తీర్పునిచ్చింది. జూన్ 18న జస్టిస్ మంజూషా దేశ్ పాండేతో కూడిన ధర్మాసనం ఇచ్చిన తీర్పును, గురువారం అందుబాటులో ఉన్న కాపీ ప్రకారం బాంబే హైకోర్టు వెల్లడించింది. భర్త నుండి విడిపోవడానికి ముందు భార్య అలవాటు పడిన జీవన ప్రమాణాలను పొందేందుకు అర్హురాలని పేర్కొంది. తన భార్యకు నెలకు రూ.15,000 భరణం చెల్లించాలని ఆదేశిస్తూ 2023 ఆగస్ట్ కుటుంబ కోర్టు ఉత్తర్వులను సవాలు చేస్తూ ఒక వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. తన భార్య నెలకు రూ.25,000 కంటే ఎక్కువ సంపాదిస్తోందని, తన నుండి 'అధిక' భరణం కోరలేదని ఆ వ్యక్తి పిటిషన్‌లో పేర్కొన్నాడు. తన నెలవారీ సంపాదన తన భార్యకు నెలకు రూ.15,000 భరణం ఇచ్చేంత ఎక్కువగా లేదని తెలిపాడు. అనారోగ్యంతో ఉన్న తన తల్లిదండ్రులను తాను చూసుకోవాల్సి వుందని పేర్కొన్నాడు. అయితే ఆ వ్యక్తి తక్కువ సంపాదిస్తున్నాడనే వాదనను అతని భార్య తోసిపుచ్చింది. అతనునెలకు రూ.లక్ష కంటే ఎక్కువ సంపాదిస్తున్నాడని ఆమె పేర్కొంది. భార్య సంపాదిస్తున్నప్పటికీ, ఆమె ఉద్యోగం కోసం రోజూ చాలా దూరం ప్రయాణించాల్సి వస్తున్నందున ఆ ఆదాయం ఆమె పోషణకు సరిపోదని కోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. అంత తక్కువ ఆదాయంతో ఆమె మంచి జీవనం గడిపే స్థితిలో లేదని హైకోర్టు పేర్కొంది. భార్య సంపాదిస్తున్నందున, ఆమె భర్త నివాసంలో అలవాటుపడిన జీవన ప్రమాణాలను పొందేందుకు ఆమె భర్త నుండి మద్దతును కోల్పోకూడదని జస్టిస్ దేశ్‌పాండే పేర్కొన్నారు. భార్య కంటే అతను ఎక్కువ సంపాదిస్తాడని, ఎటువంటి ఆర్థిక బాధ్యతలు లేవని కోర్టు పేర్కొంది. ఆ మహిళ ప్రస్తుతం తన తల్లిదండ్రులు, సోదరుడితో నివసిస్తున్నప్పటికీ, వారందరికీ అసౌకర్యం, ఆర్థిక ఇబ్బందులు కలిగించే అవకాశం ఉన్నందున, అలాగే కొనసాగించలేమని కోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. అతని తండ్రికి నెలకు రూ.28,000 పెన్షన్ వస్తున్నందున వారు ఆ వ్యక్తిపై ఆధారపడటం లేదని తెలిపింది. స్త్రీ, పురుషుల ఆదాయంలో భారీ వ్యత్యాసం ఉందని, దీనిని పోల్చలేమని పేర్కొంటూ కుటుంబ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసేందుకు బాంబే హైకోర్టు నిరాకరించింది

# స్కూల్స్,కాలేజీల్లో డ్రగ్స్ దొరికితే యాజమాన్యాలదే బాధ్యత

(మొదటి తరువాయి)

ప్రొఫెషనల్స్ ను నియమించుకోవాలని విద్యాసంస్థల యాజమాన్యాలకు సూచించారు. పిల్లల వ్యవహార శైలిలో మార్పును గమనించాల్సిన బాధ్యత టీచర్లది, యాజమాన్యాలదేనని అన్నారు. శిల్పకళా వేదికలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర్జాతీయ యాంటీ డ్రగ్ , ఇల్లీగల్ ట్రాఫికింగ్ డే అవగాహన కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. డ్రగ్స్, గంజాయి గురించి టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇస్తే.. కట్టడి చేస్తామని అన్నారు. స్కూల్స్, కాలేజీల్లో కూడా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్కూల్స్, కాలేజీల ముందు గంజాయి చాక్లెట్స్ అమ్మినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. హైదరాబాద్ టార్గెట్ న్యూయార్క్ అని.. బెంగళూర్, ముంబై, ఢిల్లీ కాదని అన్నారు. తెలంగాణలో 68 శాతం జనాభా యువత అని.. యువతకు స్కిల్స్ పెంపొందిం చేందుకు శిక్షణ ఇస్తే న్యూయార్క్ తో పోటీ పడగలమని అన్నారు. మాదక ద్రవ్య రహిత సురక్షితమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. యువతను ఆరోగ్యకరమైన ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించడమే లక్ష్యంగా కలిసి పని చేద్దామని 'కోరారు. డ్రగ్ ఫ్రీ తెలంగాణ సంకల్పానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఐటీ, ఫార్మా హబ్‌గా ఉన్న తెలంగాణ.. గంజాయి, డ్రగ్స్ హబ్‌గా మారితే మనందరం విఫలమైనట్టేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ గడ్డపై గంజాయి, డ్రగ్స్ వైపు చూస్తే వారి వెన్ను విరుస్తామని ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మరుక్షణమే స్పష్టంగా చెప్పానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 'తెలంగాణ అంటే ఉద్యమాలు.. పోరాటాల గడ్డ. ఉద్యమాల గడ్డ డ్రగ్స్‌కు అడ్డాగా మారితే అవమానకరం. పాఠశాలల నుంచి యూనివర్సిటీల వరకు విద్యార్థులపై డ్రగ్స్ ప్రభావం పడింది. డ్రగ్స్ మహమ్మారికి బలవుతున్నారు. యువత గంజాయి, డ్రగ్స్‌కు బానిసలైతే దేశం మనుగడకే ప్రమాదం. ఒక దేశాన్ని దెబ్బతీయడానికి శత్రుదేశాలు ఏ మార్గాన్ని ఎంచుకుంటాయో చెప్పలేం. కొన్ని దేశాలు కొవిడ్‌ను ఎంచుకోవచ్చు.. మరికొన్ని దేశాలు డ్రగ్స్‌ను ఎంచుకోవచ్చు. మదక ద్రవ్యాలు తరలించే వారు తెలంగాణ సరహహద్దులో అడుగు పెట్టాలంటే ఒకటికి వందసార్లు ఆలోచించుకునేలా చర్యలు ఉండాలని మంత్రివర్గ సహచరులు, పోలీసు ఉన్నతాధికారులకు ఆదేశాలిచ్చానని అన్నారు. యుద్ధం, సైనికులు అంటేనే.. పంజాబ్ గుర్తుకు వచ్చేది. అలాంటి పంజాబ్ ఇవాళ డ్రగ్స్ మహమ్మారి వలలో చిక్కుకుంది. డ్రగ్స్ నివారణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవాలి యువతను సరైన మార్గంలో పెట్టాలి, అభివృద్ధి పథంవైపు నడిపించాలని స్పోర్ట్స్ పాలసీ తీసుకొచ్చాం. 140 కోట్ల జనాభా ఉన్న దేశానికి ఒలింపిక్స్‌లో ఒక్క స్వర్ణపతకం రాకపోవటం గురించి ఆలోచించాం. యువతకు సాంకేతిక నైపుణ్యం అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. డ్రగ్స్ నిర్మూలన బాధ్యత పౌరులపై కూడా ఉంది. పిల్లల ప్రవర్తనను గమనించేందుకు ప్రత్యేకమైన సిబ్బందిని నియమించుకోవాలి. సబ్జెక్ట్, పీఈటీలను నియమించుకున్నట్టే బిహేవియర్ అబ్జర్వర్స్‌ను నియమించుకోవాలన్నారు. డ్రగ్స్ నివారణకు ప్రత్యేకంగా 'ఈగల్' అనే విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నాం. గంజాయి పంట, సరఫరా, విక్రయంపై ఈగల్ టీమ్ ప్రత్యేక నిఘా పెడుతుంది' అని సీఎం తెలిపారు. సినీనటులు రామ్‌చరణ్, విజయ్‌దేవరకొండకు ఎంత బిజీ షెడ్యూల్ ఉన్నా.. యువతకు మంచి సందేశం ఇవ్వాలని, ఈ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలవాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు' అని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాత దిల్‌రాజు, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, కోచ్ పుల్లెల గోపీచంద్, పలువురు ఉన్నతాధికారులు...తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి అవినీతి చక్రవర్తి

(మొదటి తరువాయి)

వేశారని.. రేవంత్ రెడ్డి.. అవినీతిలో చక్రవర్తి కాబట్టి ఆయన అవినీతిపై పుస్తకంలో సమగ్రంగా వివరిస్తామన్నారు. కేవలం 18 నెలల్లోనే రూ.2 లక్షల కోట్ల అప్పులు తెచ్చి కాంట్రాక్టర్లకు బిల్లులు ఇచ్చి రేవంత్ రెడ్డి కమిషన్లు మెక్కాడని ఆరోపించారు. కొత్తగా ఒక్క పథకం అమలు చేయకుండా, ఒక్క పింఛన్ మంజూరు చేయకుండా, పింఛన్లు పెంచకుండా, మహిళలకు నెలకు రూ.2,500 ఇవ్వకుండా అప్పు తెచ్చిన రూ.2 లక్షల కోట్లు ఏం చేశారని ప్రశ్నించారు. తెచ్చిన అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ గారి పాలనలో క్రమశిక్షణతో లోన్లు రీ పేమెంట్ చేసి ఏ గ్రేడ్ రేటింగ్ లో ఉన్న తెలంగాణ

రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ (ఆర్ఈసీ) నుంచి తెచ్చిన లోన్లను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సరైన సమయానికి తిరిగి చెల్లించడం లేదన్నారు. ఇన్ స్టాల్ మెంట్ల పేమెంట్ లో డిఫాల్ట్ స్టేజీకి రాష్టాన్ని తీసుకువచ్చారని.. అందుకు ఆర్ఈసీ రాసిన లేఖనే సాక్షమని అన్నారు. తాను ఆధారాలు లేకుండా ఒక్క మాట మాట్లాడనని.. పూర్తి ఆధారాలతోనే ఈ విషయాలు బయట పెడుతున్నానని చెప్పారు. ముఖ్యమంత్రి మాటకు ముందు కేసీఆర్ గారి చేసిన అప్పులు తిరిగి చెల్లించడానికే అప్పులు చేస్తున్నామని చెప్తున్నారని.. ఆయన చెప్పేవన్ని శుద్ధ అబద్దాలని ఆర్ఈసీ లేఖతో తేలిపోయిందన్నారు. కేసీఆర్ గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అత్యంత ఆర్థిక క్రమశిక్షణతో వ్యవహరించారని తెలిపారు. ప్రాజెక్టులు, ఇతర మౌలిక సదుపాయాల కోసం తెచ్చిన అప్పులను క్రమం తప్పకుండా రీ పేమెంట్ చేశారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఈసీకి చెల్లించాల్సిన రూ.1,320 కోట్లను ఈనెల 28వ తేదీలోపు చెల్లించాలని లేఖ రాసిందని.. సమయానికి రీపేమెంట్ చేయకపోతే దివాళాగా పరిగణించాల్సి వస్తుందని కూడా హెచ్చరించిందని అన్నారు. కేసీఆర్ గారి హయాంలో ఎన్ని ప్రాజెక్టులు నిర్మించినా ఏ ఒక్క కాంట్రాక్టర్ కు మొబిలైజేషన్ అడ్వాన్సులు ఇవ్వలేదని.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మళ్లీ మొబిలైజేషన్ అడ్వాన్స్ ల సంస్కృతి మొదలైందన్నారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం అనే ప్రాజెక్టు కోసం మేఘా ఇంజనీరింగ్ సంస్థకు రూ.600 కోట్లు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన రాఘవ కన్ స్ట్రక్షన్స్ కు మరో రూ.600 కోట్ల అడ్వాన్స్ ఇచ్చారని తెలిపారు. చెంచా మట్టి కూడా తీయకుండా ఒక్క ప్రాజెక్టుకే రూ.1,200 కోట్ల ముందస్తు చెల్లింపులు చేయడంలో ఆంతర్యమేమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. 2024 జూలై 6వ తేదీన ప్రజాభవన్ లో రేవంత్ రెడ్డితో సమావేశమైన తర్వాతే చంద్రబాబు నాయుడు పోలవరం ? బనకచర్ల లింక్ ప్రాజెక్టును తెరపైకి తెచ్చారని అన్నారు. 2016లో పోలవరం నుంచి బనకచర్ల లింక్ అనే ప్రాజెక్టు ప్రస్తావనే లేదన్నారు. రేవంత్ రెడ్డి తప్పుడు ప్రచారంతో కేసీఆర్ పై బురద చల్లాలని చూస్తున్నారని అన్నారు. కేసీఆర్ కలలో కూడా తెలంగాణకు నష్టం చేయరని అన్నారు. బనకచర్ల ప్రాజెక్టుతో ఒక్క ఎకరం కూడా కొత్త ఆయకట్టు లేదని ఆంధ్రా మేధావులు సైతం చెప్తున్నారని.. మేఘా ఇంజనీరింగ్ సంస్థకు లాభం చేయడానికే ఈ ప్రాజెక్టు చేపట్టారని అన్నారు.

## మరోమూడేళ్లు సీఎం రేవంత్ రెడ్డే

(మొదటి తరువాయి)

కావడానికి తాను ప్రయత్నం చేస్తానని తెలిపారు. రేవంత్‌రెడ్డి సీఎంగా దిగిపోయాక తాను ముఖ్యమంత్రిని కావడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. ఆ క్రమంలో తన అప్లికేషన్ ప్రజల దగ్గర పెడుతానని చెప్పుకొచ్చారు. గురువారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇకపోతే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకి జగ్గారెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కవిత ప్రతి విషయాన్ని రాద్దాంతం చేస్తోందని మండిపడ్డారు. కవిత బీఆర్ఎస్‌లో ఉంటే ఏంటి.. బయటకు వస్తే ఏంటని ప్రశ్నించారు. ఆమె మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. తండ్రి వారసత్వం కొడుకుకే ఉంటుందని.. ఒకవేళ కొడుకు లేకపోతే కూతురికి వచ్చే అవకాశం ఉంటుందని చెప్పారు. తాము స్పందించే అంతటి లీడర్ కవిత కాదనే తమ అభిప్రాయమని జగ్గారెడ్డి అన్నారు. కవిత పెద్ద పెద్ద మాటలు ఎందుకు మాట్లాడుతుందో అర్థం కావడం లేదని చెప్పారు. కేసీఆర్, రేవంత్‌రెడ్డి సమానమైన ప్రాధాన్యం ఉన్న నేతలని చెప్పుకొచ్చారు. రాజకీయంగా ఒకరిని మరొకరు విమర్శించుకుంటే అర్థముందని అన్నారు. కవిత ఎందుకు అనవసరంగా తమ గురించి మాట్లాడుతోందని ప్రశ్నించారు. హాయిగా బతుకమ్మ ఆడుకోకుండా కవితకి ఎందుకు ఈ పంచాయితీ అని నిలదీశారు. లిక్కర్ స్కాంలో పైసలు పెట్టడానికి కవితకి ఇన్ని వందల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని జగ్గారెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు.

## ఆరేళ్లుగా ఎన్నికల్లో పోటీ చేయని 345 పార్టీలు..

(మొదటి తరువాయి)

(ఆర్‌యూపీపీ)లను జాబితా నుంచి తొలగించే ప్రక్రియను ప్రారంభించినట్లు పేర్కొంది.కాగా, దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 2,800కు పైగా నమోదైన గుర్తింపు లేని రాజకీయ పార్టీలు (ఆర్‌యూపీపీ) ఉన్నాయని ఈసీ తెలిపింది. అయితే వీటిలో చాలా వరకు ఆర్‌యూపీపీగా కొనసాగడానికి అవసరమైన ముఖ్యమైన షరతులను నెరవేర్చడంలో విఫలమైనట్లు తమ దృష్టికి వచ్చిందని పేర్కొంది. 345 రాజకీయ పార్టీల కార్యాలయాలు భౌతికంగా ఎక్కడా లేవని ఈసీ వివరించింది. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీల జాబితా నుంచి వాటిని తొలగించే ప్రక్రియను ప్రారంభించినట్లు వెల్లడించింది.

## జీరో గ్రావిటీకి అలవాటు పడుతున్నా.

(మొదటి తరువాయి)

స్పేస్ఎక్స్‌కు చెందిన ఫాల్కన్-9 రాకెట్ నిప్పులు చిమ్ముతూ విజయవంతంగా రోదసిలోకి దూసుకెళ్లింది. ఈ సందర్భంగా అంతరిక్షం నుంచి శుభాన్షు ఓ సందేశం పంపారు. ఈ ప్రయాణంలో ప్రతిక్షణాన్ని ఆస్వాదిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం తాను జీరో గ్రావరిరటీకి అలవాటు పడుతున్నట్లు చెప్పారు. 'అందరికీ నమస్కారం.. తోటి వ్యోమగాములతో ఇక్కడ ఉండటం చాలా సంతోషంగా ఉంది. వావ్.. ఇది ఎంత అద్భుతమైన ప్రయాణం. ఈ ప్రయాణంలో ప్రతిక్షణాన్ని నిజంగా ఆస్వాదిస్తున్నాను. ఇప్పుడిప్పుడే నడవడం నేర్చుకునే చిన్నారిలా.. జీరో గ్రావిటీకి అలవాటు పడుతున్నాను. ఎలా కదలాలో, నన్ను నేను ఎలా నియంత్రించుకోవా, ఎలా తినాలో తెలుసుకుంటున్నా' అంటూ శుభాన్షు ఈ ప్రయాణంలో తన అనుభవాలను సందేశం ద్వారా పంచుకున్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి వ్యోమగాములను పంపించి అక్కడ పలు ప్రయోగాలు చేయించడానికి అమెరికాకు చెందిన వాణిజ్య అంతరిక్ష సంస్థ 'యాక్సియం స్పేస్'.. నాసా, స్పేస్ఎక్స్, ఇస్రో, ఐరోపా అంతరిక్ష సంస్థ ఈఎస్ఏ భాగస్వామ్యంతో ఈ ప్రయోగాన్ని చేపట్టింది. దీర్ఘకాలంపాటు చేపట్టే రోదసి యాత్రల్లో వ్యోమగాముల శారీరక మార్పులపై ప్రధానంగా ఈ మిషన్‌లో రిసెర్చ్ చేయనున్నారు. రోదసి యాత్రల సమయంలో కండరాలు, గుండె, రక్తనాళాలు, రోగనిరోధక వ్యవస్థపై కలిగే ప్రభావం.. ఇలా 60కి పైగా శాస్త్రీయ ప్రయోగాలను చేయనున్నారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా ఈ ప్రయోగాన్ని చేపట్టారు. ఈ ప్రయోగానికి భారత వ్యోమగామి శుభాన్షు పైలట్‌గా వ్యవహరిస్తున్నారు. 1984లో సోవియట్ యూనియన్‌కు చెందిన ఇంటర్‌కాస్మోస్ మిషన్ కింద సూయజ్ టీ-11 వ్యోమనౌకలో భారత వ్యోమగామి రాకేశ్‌శర్మ తొలిసారిగా అంతరిక్షంలోకి వెళ్లి ఎనిమిది రోజులపాటు ఉండి తిరిగి వచ్చారు. తాజా ప్రయోగంతో 41 ఏండ్ల తర్వాత రోదసిలోకి వెళ్తున్న రెండో భారతీయుడిగా శుభాన్షు రికార్డు సృష్టిస్తున్నారు. ఐఎస్ఎస్‌లోకి వెళ్తున్న తొలి భారతీయుడు కూడా ఇతనే.అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం(ఐఎస్ఎస్)లోకి అడుగుపెట్టి శుభాన్షు శుక్లా చరిత్ర సృష్టించారు. అంతరిక్షంలోకి వెళ్లిన రెండో భారతీయుడిగా ఆయన ఘటన సాధించారు. ఆక్సియం-4 ఐఎస్ఎస్‌తో డాక్ అయింది. దాదాపు నెల రోజుల ఆలస్యం, అనేక వాయిదాల తర్వాత జూన్ 25న స్పేస్ఎక్స్ డ్రాగన్ ÷÷-లట్ ఆక్సియం-4 విజయవంతంగా అంతరిక్షంలోకి బయలుదేరింది. ఇలా ఐఎస్ఎస్ చేరుకున్న మొదటి భారతీయుడి రికార్డు కూడా శుభాన్షు శుక్లా ఖాతాలో చేరింది. 28 గంటలు ప్రయాణించిన డ్రాగన్ అంతరిక్ష నౌక ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్(ఐఎస్ఎస్)ను చేరుకుంది. భూమికి 418 కిలోమీటర్ల ఎత్తులో ఎగురుతూ, గంటకు 17,000 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే ఐఎస్ఎస్ ని చేరుకోవడానికి అంతరిక్ష నౌక అనేక విన్యాసాలు చేయాల్సి వచ్చింది. ఆక్సియం-4 బృందం ఐఎస్-ఎస్‌లో దాదాపు 14 రోజులు ఉంటారు. అక్కడ ఉన్న సిబ్బందితో కలిసి పనిచేస్తారు.

## పార్లమెంట్ ఎప్పటికీ సుప్రీం కాదు

(మొదటి తరువాయి)

బేసిక్ స్ట్రక్చర్ డాక్ట్రీన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగాన్ని సవరించేందుకు పార్లమెంట్‌కు అధికారాలు ఉన్నాయి. కానీ, రాజ్యాంగం ప్రాథమిక రూపాన్ని మాత్రం అది మార్చలేదన్నారు. భారత 52వ సీజేఐగా గవాయ్ గత నెల బాధ్యతలు స్వీకరించారు. తూర్పు మహారాష్ట్రలోని అమరావతిలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. శాసన, న్యాయ, కార్యనిర్వాహక విభాగాల్లో ఏది అత్యున్నతమైందని తరచూ చర్చ తలెత్తుతోందని గవాయ్ అభిప్రాయపడ్డారు. ' చాలామంది పార్లమెంట్ అత్యున్నతమైందని అంటారు. కానీ, నా ఉద్దేశంలో భారత రాజ్యాంగమే అత్యంత ముఖ్యమైంది. ప్రజాస్వామ్యంలోని మిగిలిన మూడు విభాగాలు దానికిందే పనిచేస్తాయి. మనం విధులు నిర్వహిస్తున్నామని న్యాయమూర్తులు ఎల్లవేళలా గుర్తుంచుకోవాలి. మనం ప్రజల హక్కులకు, రాజ్యాంగ విలువలు, నిబంధనలకు రక్షకులం. కేవలం మనకు అధికారం మాత్రమే లేదు. బాధ్యతలు కూడా ఉన్నాయి. తీర్పుల గురించి ప్రజలు ఏమనుకొంటున్నారు అన్నది జడ్జీలను ప్రభావితం చేయకూడదు. మనం స్వతంత్రంగా ఆలోచించాలి' అని పేర్కొన్నారు. తాను రాజ్యాంగం ప్రసాదించిన హక్కులకు అండగా నిలుస్తానన్నారు. బుల్డోజర్ న్యాయంపై తాను ఇచ్చిన తీర్పు మీద ఆయన స్పందించారు. ప్రతిఒక్కరికీ నివసించేందుకు ఇల్లు ఉండాలన్నారు. చిన్నప్పుడు తాను ఆర్కిటెక్ట్ కావాలనుకొన్నట్లు చెప్పారు. కానీ, తాను లా చదవడం తన తండ్రి కోరిక అని పేర్కొన్నారు. స్వాతంత్య ఉద్యమంలో ఆయన అరెస్టు కావడంతో.. లా చదవలేక పోయారన్నారు.

## తెలంగాణ ఉద్యోగులలకు శుభవార్త

(మొదటి తరువాయి)

26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఊపిరి పీల్చుకునే అవకాశం లభించింది. డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. ప్రభుత్వంపై భారీ ఆర్థిక భారం ఉన్నప్పటికీ, సంక్షేమ పథకాల అమలు కొనసాగుతుండగానే, ఉద్యోగుల ఆరోగ్య ఖర్చులకు సంబంధించిన బిల్లులను ప్రాధాన్యతతో పరిష్కరించారు. 2023 మార్చి 4 నుండి 2025 జూన్ 20 వరకు పెండింగ్‌లో ఉన్న మెడికల్ బిల్లులను సమగ్రంగా పరిశీలించి ఈ మొత్తాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాలు, పింఛన్ హక్కుదారులు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని అభినందించాయి. ప్రభుత్వ నిబద్ధతను ఈ చర్య ప్రతిబింబించిందని పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వం మారిన సందర్భాల్లో ఈ విధంగా వెంటనే స్పందించిన ఉదాహరణలు తక్కువగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ వైఖరితో నష్టపోయిన వర్గాలకు న్యాయం జరుగుతుందని, భవిష్యత్తులో మరిన్ని సానుకూల చర్యలు కూడా ఆశించదగిన వాతావరణం ఏర్పడిందని ఉద్యోగులు, పింఛనర్లు తెలిపారు. బోనాలు పండగ ప్రారంభమైన వేళ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. పెండింగ్‌లో ఉన్న రూ.180.30 కోట్ల మేర మెడికల్ బకాయిలను క్లియర్ చేసినట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. దీంతో 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరట లభించనుందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వంలోని పెండింగ్ బిల్లులనూ క్లియర్ చేసినట్లు ఉపముఖ్యమంత్రి తెలిపారు.

## టూ వీలర్లపై టోల్ ఛార్జీలు

(మొదటి తరువాయి)

అవన్నీ ఫేక్ వార్తలని స్పష్టం చేసింది. టోల్ వసూలు ప్రతిపాదన ఏదీ పరిశీలనలో లేదని స్పష్టం చేసింది. 'భారత ప్రభుత్వం ద్విచక్ర వాహనాలపై టోల్ వసూలు చేయాలని యోచిస్తున్నట్లు కొన్ని మీడియా సంస్థలు కథనాలు ప్రచురించాయి. అలాంటి ప్రతిపాదన ఏదీ పరిశీలనలో లేదు. ద్విచక్ర వాహనాలకు టోల్ ఛార్జీలను ప్రవేశపెట్టే ప్రణాళికలు లేవు. అవన్నీ ఫేక్ వార్తలు' అంటూ ఎన్‌హెచ్ఏఐ ఎక్స్ ద్వారా స్పష్టం చేసింది.జాతీయ రహదారులపై ఇప్పటి వరకూ ఫోర్ వీలర్స్, ఇతర పెద్ద వాహనాలకు మాత్రమే టోల్ ఫీజు వసూలు చేస్తున్నారు. దీంతో ద్విచక్ర వాహనాలు, మూడు చక్రాల ఆటోలు టోల్ కట్టకుండానే జాతీయ రహదారులపై ప్రయాణిస్తున్నాయి. అయితే, ఈ విధానంలో మార్పునకు కేంద్రం శ్రీకారం చుట్టినట్లు ప్రచారం జరుగుతోంది. వచ్చే నెల అంటే జులై 15 నుంచి జాతీయ రహదారులపై ద్విచక్ర వాహనాలకు టోల్ వసూలు చేయాలని కేంద్రం భావిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. ఈ వార్తలపై కేంద్రం తాజాగా క్లారిటీ ఇచ్చింది.

## ప్రాజెక్టుల నిర్వహణలో సర్కార్ నిర్లక్ష్యం

(మొదటి తరువాయి)

కనిపిస్తోందని కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. జూరాలకు వరద ఉద్ధృతి దృష్ట్యా ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దునిద్ర వీడాలని సూచించారు. జూరాల ప్రాజెక్టుకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కెటిఆర్ కోరారు. జూరాల ప్రాజెక్టులోని 9వ నంబర్ గేట్ రోప్ తెగిపోవడం కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. ఒక్క ఇటుక పేర్చడం కూడా చేతకాని ముఖ్యమంత్రికి కనీసం ఉన్న ప్రాజెక్టు నిర్వహణ కూడా రాకపోవడం వల్లే జూరాల ప్రాజెక్టు డేంజర్‌లో పడిందని ఆరోపించారు. ప్రతిఏటా వరద వస్తుందని తెలిసినా స్పిల్ వే వద్ద మెయింటెనెన్స్ పనులు చేయించడంలో రేవంత్ సర్కారు నిర్లిప్తత స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. జూరాలకు క్రమంగా వరద ఉదృతి పెరుగుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి, మంత్రులు ఇప్పటికైనా మొద్దునిద్ర వీడాలని అన్నారు. ఇప్పటికే ఈ ప్రభుత్వ అసమర్థత వల్ల ఎస్.ఎల్.బి.సి టన్నెల్ కుప్పకూలి ఎనిమిది మంది నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పెద్దవాగుకు గండిపడి 16 గ్రామాలు ముంపునకు గురయ్యాయని, వ్టటెం పంప్ హౌజ్ మునిగిపోయిందని, సుంకిశాల రిటేనింగి వాల్ కుప్పకూలి వందల కోట్ల నష్టం వాటిల్లిందని తెలిపారు. ఇప్పుడు జూరాల 9వ నంబర్ గేట్ రోప్ తెగిపోవడంతోపాటు ఇతర గేట్ల రోప్‌లు బలహీనంగా ఉండటం ప్రాజెక్టును ప్రమాదంలోకి నెట్టిందని చెప్పారు. ప్రభుత్వం వెంటనే దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయడంతోపాటు ఎగువ నుంచి పెరుగుతున్న ఇన్ ఎ÷-లోను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ పకడ్బందీగా వ్యవహరించాలని తెలిపారు. జూరాల ప్రాజెక్టుకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.

# సంపాదకీయం

## స్థానిక ఎన్నికల్లో బిసి రిజర్వేషన్ల సమస్య !

స్థానిక ఎన్నికల నిర్వహణకు హైకోర్టు లైన్ క్లీయర్ చేయడంతో పాటు, డెడ్‌లైన్ కూడా విధించింది. మరోవైపు 42శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేసే ఎన్నికలు నిర్వహించాలని బిఆర్ఎస్, బిజెపి డిమాండ్ చేస్తున్నాయి. కులగణన చేసి చరిత్ర సృష్టించామని, మోడీకి సవాల్ విసిరామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బిసి రిజర్వేషన్ల అమలు అంత సులువు కాదు. స్థానిక ఎన్నికల్లో ఎలా అమలు చేస్తారన్నదానికి అసలు ప్రణాళిక ఉందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. కేంద్రం దీనికి ఆమోదం తెలిపితేనే ముందుకు సాగం సాధ్యం అవుతుంది. ఎన్నికలను 3 నెలల్‌ఓగా పూర్తి చేయాలని హైకోర్టు గడువు విధించడంతో బీసీ రిజర్వేషన్ల అమలుపై రాష్ట్ర సర్కారు కసరత్తు చేయాల్సి ఉంది. ఎలా చేస్తే అడుగు ముందుకు పడుతుందో ఇప్పుడు సవాల్ కానుంది. కేంద్రాన్ని తిడుతూ పోతే సమస్య పరిష్కారం కాదు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం.. విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను ఉభయ సభల్లో ఆమోదించి, రాష్ట్రపతి ఆమోదం కోసం ఇప్పటికే పంపించింది. ప్రస్తుతం ఈ రెండు బిల్లులు అక్కడే పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని ఆమోదింప చేయాలని ఢిల్లీలో ధర్నా కూడా నిర్వహించారు. కిషన్‌రెడ్డి ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. అయితే బిసి కులగణన అంతా తప్పుల తడకగా ఉందని బిజెపి వాదిస్తోంది. మరోవైపు కేంద్రం చేసే గణనకే చట్టబద్దత ఉంటుంది. ఈ క్రమంలో ఎన్నికల్లో ఇచ్చి న హామీ మేరకు లేదా పదేపదే ప్రకటించిన మేరకు రాష్ట్ర ప్రభుత్వమే 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే అంశాన్ని ఎలా అమలు చేస్తారన్నది చూడాలి. ప్రస్తుతం ఎస్సీలకు 18, ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటిస్తే మొత్తం రిజర్వేషన్లు 70 శాతం చేరే అవకాశం ఉన్నది. ఎట్టి పరిస్థితుల్లోనూ రిజర్వేషన్లు 50 శాతం మించరాదని ఇప్పటికే సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. అందువల్ల ప్రభుత్వ నిర్ణయాన్ని ఎవరైనా కోర్టుల్లో సవాల్ చేస్తే మొత్తం ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయే ప్రమాదం ఉన్నది. అలాంటప్పుడు కేంద్రం అంగీకరించకుండా 42శాతం రిజర్వేషన్లు సాధ్యం కాదు. అది కాకుంటే స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు కూడా సాధ్యం కావు. అందువల్ల పార్టీ పరంగా 42శాతం బిసి రిజర్వేషన్లు ఇస్తామనే ప్రకటన చేయడం మినహా మరోమార్గం లేదు. బిసి రిజర్వేషన్ల బిల్లులను పార్లమెంట్‌లో ఆమోదించి, 9వ షెడ్యూల్‌లో చేర్చడం ద్వారా తమిళనాడుకు కల్పించినట్లే తమకు రక్షణ కల్పించాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నది. కానీ కేంద్రం నుంచి ఇప్పటివరకూ ఎలాంటి స్పందన రాలేదు. మరోవైపు ఎట్టి పరిస్థితుల్లో రిజర్వేషన్లు 50 శాతం మించరాదనే సుప్రీంకోర్టు తీర్పు ఉన్నది. దీంతో కోర్టు తీర్పులు, రాజ్యాంగ నిబంధనలులాంటి అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని ముందుకెళ్లాల్సి ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును గత మార్చిలోనే అసెంబ్లీ అమోదించింది. కానీ బీసీ రిజర్వేషన్ల పెంపు రాష్ట్ర పరిధిలో తీసుకునే నిర్ణయం కాకపోవడంతో గవర్నర్ ఆ బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపారు. ప్రస్తుతం ఇది రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది. దీనిపై ఇప్పటివరకూ రాష్ట్రపతి ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ విషయంలో న్యాయ నిపుణులను సంప్రదించి, ఆచితూచి అడుగేయాలని భావిస్తున్నట్లుగా కనిపిస్తోంది. రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తేవడంపైనా ప్రభుత్వం ఆలోచించాల్సి ఉంది. అయితే రాజ్యాంగ పరంగా సాధ్యాసాధ్యాలను పరిశీలించిన తరవాతే రాష్ట్రపతి ఆఓదం తెలుపుతారు. కాబట్టి ఇలాంటి విషయాల్లో రాష్ట్రపతి కూడా న్యాయ సలహాకు పంపుతారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు నేరుగా రాష్ట ప్రభుత్వమే జీవో ఇవ్వడం సాధ్యమువుతందా అన్న విషయం కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఇలా చేయడం వల్ల వచ్చే న్యాయపరమైన చిక్కులపైనా ప్రభుత్వం ఆరా తీస్తున్నది. నిజానికి ఇప్పుడున్న పరిస్థితుల్లో అంటే ఈ మూడు నెలల్లో కేంద్రం నుంచి సానుకూల నిర్ణయం రాకపోవచ్చు. అందువల్ల పార్టీపరంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇచ్చి.. ఎన్నికలకు వెళ్లడమే ఉత్తమం. మరోవైపు హైకోర్టు తీర్పు తరవాత పంచాయితీ ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం సానుకూలంగానే ఉన్నట్లు కనిపిస్తోంది. ఎందుకంటే హైకోర్టు తీర్పు తర్వాత సీఎస్ రామకృష్ణారావును పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు కలిసి చర్చించారు. ఈ సందర్భంగా కోర్టు తీర్పులోని అంశాలను వివరించారు. రిజర్వేషన్లపై క్లారిటీ వస్తే.. వెంటనే ఎన్నికల ప్రక్రియ ప్రారంభించేం దుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ఇదే విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డికి సీఎస్ రామకృష్ణారావు వివరించినట్లు తెలిసింది. రిజర్వేషన్ల బిల్లుపై రాష్ట్రపతి నుంచి ఎలాంటి ఆమోదం రాకుంటే తమిళనాడు తరహాలో సుప్రీంకోర్టు మెట్లెక్కాలని కొందరు సూచించినట్లు సమాచారం. మరోవైపు తెలంగాణలో కులగణన, ఇక్కడి నుంచి వెళ్లిన రిజర్వేషన్ల బిల్లులపై కేంద్రం పెద్దగా స్పందించడం లేదు. సానుకూలతనూ వ్యక్తం చేయడం లేదు. ఈ నేపథ్యంలోనే కేంద్రం జనగణనతోపాటు కుల గణన చేపట్టాలని నిర్ణయించింది. ఈ క్రమంలో బీసీ రిజర్వేషన్ల బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం లభిస్తుందా అన్న అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. సమగ్ర కులగణన సర్వే వివరాలు, అసెంబ్లీలో ఆమోదం పొందిన బీసీ బిల్లు ఆధారంగా నేరుగా బీసీలకు నేరుగా 42 శాతం రిజర్వేషన్లను ప్రకటిస్తే వచ్చే న్యాయపరమైన చిక్కుల నేపథ్యంలో.. ప్రభుత్వం ఏం చేస్తుందన్న చర్చ సాగుతోంది. ఓ రకంగా ఇది అంత సులవైన విషయం కాదు. ప్రభుత్వ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా తయారయ్యింది.

## ఎస్‌సీవో డిక్లరేషన్‌పై సంతకం చేయని రాజ్‌నాథ్ సింగ్



క్వింగ్‌డోవ్ -ప్రజా స్వేచ్ఛ

షాంఘై సహకార సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న సమావేశాల్లో రూపొందించిన సంయుక్త డిక్లేరేషన్ పై సంతకం చేసేందుకు భారత్ నిరాకరించింది. ఆ డిక్లరేషన్‌పై సంతకం చేయబోమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. చైనాలోని క్వింగ్‌డావోలో ఈ సమావేశాలు జరుగుతున్నాయి. పెహల్గామ్ ఉగ్రదాడి ఘటన గురించి ఆ డిక్లరేషన్‌లో ప్రస్తావన చేయని కారణంగా.. ఎస్‌సీవో డిక్లరేషన్‌పై సంతకం చేయడంలేదని మంత్రి రాజ్‌నాథ్ వెల్లడించారు. ఉగ్రవాద అంశంపై సమావేశాల్లో చర్చించారు. ఈ నేపథ్యంలో జాయింట్ డిక్లరేషన్ సమర్పించారు. కానీ ఉగ్రవాదంపై ఇండియా వ్యక్తం చేసిన అభిప్రాయాలను దాంట్లో పేర్కొనలేదు. అయితే భారత్ అభ్యంతరం వ్యక్తం చేయడంతో.. జాయింట్ డిక్లరేషన్‌ను నిలిపివేశారు. పెహల్గామ్ ఉగ్రవాద దాడి వెనుక పాకిస్థాన్ హస్తం ఉన్నట్లు భారత్ ఆరోపిస్తున్నది. ఎస్సీవో డిక్లరేషన్‌లో బలోచిస్తాన్‌లో జరిగిన ఉగ్రదాడిని ప్రస్తావించారు. మార్చిలో హైజాక్ అయిన జాఫర్ ఎక్స్‌ప్రెస్ ఘటనను ఖండించారు. కానీ ఆ డాక్యుమెంట్ నుంచి పెహల్గామ్ దాడి విషయాన్ని తొలగించారు. దీంతో రాజ్‌నాథ్‌తో పాటు భారత బృందం ఆ డిక్లరేషన్‌ను వ్యతిరేకించింది.

## ఇరాన్ లొంగిపోవాలనే అమెరికా ఆ దాడులు చేసింది: ఖమేనీ



టెహ్రాన్ -ప్రజా స్వేచ్ఛ

ఇరాన్ సుప్రీం నేత అయతొల్లా అలీ ఖమేనీ దేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. అణు కేంద్రాలపై అమెరికా జరిపిన దాడిని ఆయన ఖండించారు. ఆ దాడి కేవలం న్యూక్లియర్ అంశాలపై కాదు అని, అణు శుద్ధీకరణ గురించి అసలే కాదు అని, కానీ ఇరాన్ లొంగిపోవాలన్న కాంక్షతో అమెరికా దాడులకు ప్రయత్నించినట్లు ఖమేనీ తెలిపారు. ఓ సారి మానవ హక్కులు, ఓ సారి మహిళా హక్కులు, ఓ సారి అణు కేంద్రాల అంశం, ఓ సారి మిస్సైళ్ల గురించి అమెరికా వత్తిడి తెస్తుందన్నారు. వాస్తవానికి ఈ అంశాల కన్నా.. తాము లొంగిపోవాలన్న ఉద్దేశంతోనే అమెరికా దాడులకు దిగినట్లు ఖమేనీ వెల్లడించారు. అణు కేంద్రాలపై అమెరికా దాడి చేసిన తర్వాత తొలిసారి ఖమేనీ దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. సరెండర్ అన్న పదం తమ నిఘంటువులో లేదన్నారు. ఇరాన్ ప్రజలు ఐక్యతను ప్రదర్శించినట్లు ఖమేనీ మెచ్చుకున్నారు. తామంతా ఒకే స్వరాన్ని వినిపించినట్లు చెప్పారు. సరెండర్ కావాలని ట్రంప్ పేర్కొన్నారని, కానీ ఇరాన్ లాంటి గొప్పదేశానికి ఆ పదం ఓ అవమానం అని తెలిపారు. అమెరికా తన నైజాన్ని చెప్పకనే చెప్పేసిందని, ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్‌ను ఆ దేశం వ్యతిరేకిస్తున్న విషయం స్పష్టమైందన్నారు. ఇజ్రాయిల్ విజయం సాధించామని , దీని పట్ల కంగ్రాట్స్ చెబుతున్నట్లు ఖమేనీ తెలిపారు. అణు కేంద్రాలపై దాడి చేసిన అమెరికా ఆ దాడులతో ఎటువంటి ఘనతను సాధించలేదని అన్నారు. జరిగిన ఘటన పట్ల అమెరికా అధ్యక్షుడు అతిగా ప్రచారం చేసినట్లు ఖమేనీ ఆరోపించారు. పశ్చిమాసియా ప్రాంతంలో ఉన్న కీలకమైన అమెరికా వైమానిక స్థావరాన్ని టార్గెట్ చేశామని, కానీ దాన్ని వాళ్లు కొట్టిపారేశారని అన్నారు.

## డ్రగ్స్‌కు అడ్డాగామారిస్తే సహించం







-మత్తు జోలికెళ్తే వెన్నులో వణుకు పుట్టాలి
-ఆనవాళ్లు దొరికితే విద్యాసంస్థలపైనా కేసులు
-యువతరం జీవితాలను నాశనం చేసుకోవద్దు
-గంజాయిని అరికట్టేందుకు ఈగల్ సంస్థ ఏర్పాటు
- మాదక ద్రవ్యాల నియంత్రణ సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్-ప్రజా స్వేచ్ఛ

ఉద్యమాల గడ్డను డ్రగ్స్‌కు అడ్డాగా మారిస్తే సహించేది లేదని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. మత్తు జోలికి వెళ్తే, వెన్నులో వణుకు పుట్టేలా వ్యవహరిస్తామని తేల్చిచెప్పారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని మాదాపూర్ శిల్పకళా వేదికలో గురువారం ఏర్పాటు చేసిన సదస్సులో సీఎం ప్రసంగించారు. ”కొమరం భీం జల్, జంగిల్, జమీన్ కోసం పోరాడారు. ఆ తర్వాత చాకలి ఐలమ్మ తదితరులు భూమి కోసం భుక్తి కోసం ఉద్యమించారు. వారి పోరాట స్ఫూర్తితో స్వరాష్ట్రం సాధించే వరకు విశ్రమించలేదు. అలాంటి నేలపై డ్రగ్స్ ప్రభావం పడింది” అని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. విద్యాసంస్థలు విద్యార్థుల రోజువారి ప్రవర్తనపై నిఘా పెట్టాలని సూచించారు. ”చదువు కోసం టీచర్లను నియమించిన విధంగా సైకాలజీ టీచర్లనూ పెట్టుకోవాలి. విద్యార్థులను గమనించి దారిలో పెట్టాలి. యాజమాన్యం, టీచర్లకు కూడా సామాజిక బాధ్యత ఉంది. విద్యాసంస్థల్లో ఓరియంటేషన్ క్లాస్‌లు ఏర్పాటు చేయాలి. విద్యాసంస్థల ఆవరణలో డ్రగ్స్ వాడుతూ దొరికితే ఆ యాజమాన్యాలపై కూడా కేసులు పెడతాం” అని హెచ్చరించారు. యువత గంజాయి, డ్రగ్స్‌కు బానిసలైతే దేశ మనుగడకే ప్రమాదమని ఆందోళన వ్యక్తం చేశారు. ”ఒక దేశాన్ని దెబ్బతీయడానికి శత్రుదేశాలు ఏ మార్గాన్ని ఎంచుకుంటాయో చెప్పలేం.కానీ మాదక ద్రవ్యాలు తరలించే వారు



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

తెలంగాణ సరిహద్దుల్లో అడుగు పెట్టాలంటే ఒకటికి వంద సార్లు ఆలోచించేలా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఇప్పటికే ఆదేశాలిచ్చాం” అని చెప్పారు. ”యుద్ధం, సైనికులు అంటే.. ఒకప్పుడు పంజాబ్ గుర్తుకొచ్చేది. అలాంటి రాష్ట్రం ప్రస్తుతం మత్తు పదార్థాల వలలో చిక్కుకుంది. ఆ పరిస్థితి మన రాష్ట్రానికి రాకూడదు. డ్రగ్స్ నివారణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవాలి. ఐటీ, ఫార్మా హబ్‌గా ఉండాలే తప్ప గంజాయి హబ్‌గా మారకూడదు. యువతను సరైన మార్గంలో పెట్టాలి” అని అన్నారు. యువతను అభివృద్ధి పథం వైపు నడిపించేందుకు స్పోర్ట్స్ పాలసీ తీసుకొచ్చామనీ, 140 కోట్ల జనాభా ఉన్న దేశానికి ఒలింపిక్స్‌లో ఒక్క బంగారు పతకం రాకపోవటం గురించి ఆలోచించి, ప్రపంచం మెచ్చేలా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని తెలిపారు. పివి.సిందూ, నిఖిత్ జరీనా, దీప్తి మొదలగు క్రీడాకారులకు ప్రభుత్వం ఉన్నత స్థాయి ఉద్యోగాలిచ్చి గౌరవించిందనీ, యువతకు సాంకేతిక నైపుణ్యం అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామన్నారు. క్రీడలతో పాటు రాష్ట్రాన్ని ప్రపంచ పటంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు 2040 విజన్ డాక్యుమెంట్ రూపొందించామనీ, పదేండ్లలో ఒక ట్రిలియన్, 20 ఏండ్లలో 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడమే లక్ష్యంగా పని చేస్తున్నామని వివరించారు. చాక్లెట్లు, ఐస్‌క్రీముల్లో గంజాయి, డ్రగ్స్ కలిపి విక్రయిస్తున్నారని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్, గంజాయి నివారణకు ప్రత్యేకంగా 'ఈగల్' అనే విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. గంజాయి పంట, సరఫరా, విక్రయంపై ఈగల్ టీమ్ ప్రత్యేక నిఘా పెడుతుందన్నారు. సినీ హీరోలు రామ్‌చరణ్‌తేజ, విజరు దేవరకొండ, పుల్లెల గోపిచంద్ లాంటి వారు ప్రభుత్వం చేపట్టిన డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం తమ వంతు ప్రయత్నం చేస్తున్నారని అభినందించారు. ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకున్నా పట్టుదల, కఠోర శ్రమతోనే సినీ రంగంలో లెజెండరీగా చిరంజీవి గుర్తింపు పొందారని గుర్తు చేశారు. ఆయన ఏ రోజూ వ్యసనాలకు బానిస కాలేదని అన్నారు. సినిమాల్లో పోషించిన పాత్రలు పాజిటివ్‌గా ఉన్నా, నెగెటివ్‌గా ఉన్నా వారి నిజజీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని సీఎం యువతకు పిలుపునిచ్చారు. అంతకు ముందు డ్రగ్స్ మహమ్మారి వల్ల జరిగే అనర్థాలపై సురేశ్‌పాణి రూపొందించి షార్ట్ ఫిల్మ్‌తో పాటు నల్లగొండ గద్దర్ పాడిన పాటను ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి అవిష్కరించారు.

# స్థానిక' పోరుకు లైన్ క్లియర్..!






తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ప్రజా స్వేచ్ఛ...
స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్న హైకోర్టు ఉత్తర్వులతో గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణలో ఎట్టకేలకు స్పష్టత వచ్చింది.
ఇప్పటికే పంచాయతీ సర్పంచ్‌ల పదవీకాలం పూర్తయ్యి 17 నెలల సమయం గడిచినా తిరిగి ఎన్నికలు నిర్వ హించని నేపథ్యంలో ఎట్టి పరిస్థితు ల్లో సెప్టెంబర్ నెలలోగా ఎన్నికలు పూర్తిచేయాలని హైకోర్టు ఆదేశించింది. దీంతో రానున్న రెండు, మూడు నెలల కాలంలోనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా గ్రామాల్లో, ఆశావహుల్లో సందడి మొదలైంది.

**-పల్లెల్లో పడకేసిన పాలన..**

గ్రామ పంచాయతీలకు 2019 జనవరిలో ఎన్నికలు జరగ్గా.. గతేడాది ఫిబ్రవరి 2 నాటికి పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ముగిసింది. సుమారు ఏడాదిన్నర కాలంగా సర్పంచ్‌లు లేక గ్రామాల్లో పాలన బోసిపోయింది. సకాలంలో ఎన్నికలు చేపట్టకపోవడంతో కేంద్రం నుంచి వచ్చే నిధులు సైతం నిలిచిపోయి.. గ్రామాల్లో పెద్దగా అభివృద్ధి పనులు చోటుచేసుకోలేదు. చాలావరకు గ్రామాల్లో అత్యవసర పనులు మాత్రమే చేపట్టారు. ప్రధానంగా తాగునీరు, పారిశుధ్యం, వీధిలైట్లు, డ్రెయినేజీ తదితర పనులు తప్పా మిగతా అభివృద్ధి పనులు, శాశ్వత సమస్యల పరిష్కారానికి చర్యలు కరువయ్యాయి. మేజర్ గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య నిర్వహణ సైతం అస్తవ్యస్తంగా తయారైంది. పాలకవర్గాలు లేకపోవడంతో వారి స్థానంలో నియమించిన ప్రత్యేకాధికారులు గ్రామాల్లో అడుగు పెట్టకపోవడంతో గ్రామాల్లో పరిపాలన మందగించింది. దీంతో పూర్తి భారం పంచాయతీ కార్యదర్శులపైనే పడటంతో వారు సైతం ఏమీ చేయలేక చేతులేత్తేస్తున్న పరిస్థితి తలెత్తుతోంది.

**-వీడని సందిగ్ధం..**

స్థానిక సంస్థల ఎన్నికలను సెప్టెంబర్ లోగా నిర్వహించాలన్న హైకోర్టు తీర్పు నేపథ్యంలో ముందుగా ఏ ఎన్నికలు నిర్వహిస్తారన్నది ఆసక్తిగా మారింది. ముందుగా పంచాయతీ ఎన్నికలా.. లేక ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు చేపడుతారా.. అన్నదానిపై చర్చ మొదలైంది. అలాగే బీసీ రిజర్వేషన్లను 42 శాతం అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నప్పటికీ దీనిపై పార్లమెంట్ ఆమోదం తెలపాల్సి ఉంది. దీంతో బీసీ రిజర్వేషన్ల అమలు సాధ్యమవుతుందా.. లేక పాత పద్ధతిలోనే నిర్వహిస్తారా.. అన్న దానిపై కూడా సందిగ్ధం నెలకొంది. ఇప్పటి వరకు ఎస్సీ, ఎస్టీల జనాభా ప్రాతిపదికన మాత్రమే ఓటర్ల జాబితా అందుబాటులో ఉండేది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన కులగణన ద్వారా బీసీల జనాభా, ఓటర్ల డాటా కూడా అందుబాటులోకి వచ్చింది. ఒకవేళ బీసీ రిజర్వేషన్ల అమలుకు ఆమోదం లభిస్తే అదనంగా బీసీ జనాభా డేటా బేస్‌ను అనుసంధానం చేయాల్సి ఉంటుంది. ఇందుకు మరింత సమయం పట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# మత్తుకు బానిసలై జీవితాన్ని కోల్పోవద్దు

**-జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి**

మహబూబ్నగర్ ,ప్రజా స్వేచ్ఛ...
మాదక ద్రవ్య దుర్వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం ర్యాలీ నిర్వహణ మాదక ద్రవ్యాల నియంత్రణ ప్రతి పౌరుడు బాధ్యత ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి బి.పాపి రెడ్డి మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాల పై యువత లో అవగాహన కలిగించాలని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి బి.పాపి రెడ్డి అన్నారు.గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో మహిళా,శిశు సంక్షేమ శాఖ,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ,పోలీస్ శాఖ లు స్టేడియం గ్రౌండ్ నుండి తెలంగాణా చౌరస్తా వరకు నిర్వహించిన అంతర్జాతీయ మాదక ద్రవ్య దుర్వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం 2025 ర్యాలీని స్టేడియం గ్రౌండ్ వద్ద ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి బి.పాపి రెడ్డి,జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ,ఎస్.పి.డి.జానకి లు జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలల్లో విద్యార్థులు, యువత డ్రగ్స్ బారిన పడకుండా డ్రగ్స్ వలన కలిగే దుష్ప్రభావాలను వారికి అవగాహన కలిగించాలని అన్నారు.సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా డ్రగ్స్ వినియోగం అరికట్టేందుకు పోలీస్,జిల్లా యంత్రాంగానికి సహకారం అందించాలని అన్నారు.కేవలం అంతర్జాతీయ మాదక




ద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం రోజున మాత్రమే కాకుండా అనునిత్యం మాదకద్రవ్యాల వినియోగం పై నిఘా ఉంచి ఎటువంటి సమాచారం ఉన్నా పోలీస్ శాఖ కు తెలుపాలని అన్నారు.జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ విద్యార్థులు,యువత మాదకద్రవ్యాల బారిన పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. కీళ్ళపొలిస్, ఎక్సైజ్ యంత్రాంగం వివిధ శాఖలు సమన్వయం తో మాదకద్రవ్యాల నియంత్రణ కు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కలశాలల్లో మాదక ద్రవ్యాల వినియోగం పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం, రవాణా పై ఎటువంటి సమాచారం తెలిసినా డయల్ 100, 1908 తో ఫ్రీ నంబర్ కు సమాచారం అందుంచాలని కోరారు. స్టేడియం గ్రౌండ్ వద్ద మహిళా శిశు సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను జిల్లా జడ్జి, కలెక్టర్, ఎస్.పి.,లు తిలకించారు. స్టేడియం గ్రౌండ్ నుండి తెలంగాణా చౌరస్తా వరకు డ్రగ్స్ వద్దు జీవితం ముద్దు అంటూ నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ చౌరస్తా వద్ద డ్రగ్స్ నియంత్రణ పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, యువత, అధికారులు, ఉద్యోగులు, సీనియర్ సిటిజన్ లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో డి.ఎస్.పి.వేంకటేశ్వర్లు, మహిళా,శిశు సంక్షేమ శాఖ అధికారిణి జరీనా బేగం,జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి ఇందిర,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె.కృష్ణ, డి.పి.అర్. ఓ శ్రీనివాస్, ఎల్.డి.ఎం. భాస్కర్, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, ఏ.ఎం. ఓ డి.శ్రీనివాస్, రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ నటరాజ్, సీనియర్ సిటిజన్ పోరం నుండి నాగభూషణం, జగపతి రావు తదితరులు పాల్గొన్నారు

# 93 సార్లు రక్తదానం చేసిన చలిగల్ మహ్మద్ బాబుజాన్

**-ప్లేట్ లెట్స్ ,పాస్మా దానం**

జగిత్యాల జిల్లా ,ప్రజా స్వేచ్ఛ...
రక్త దానం చేయండి, ప్రాణ దాతలుగా చరిత్ర లో నిలవండి అంటున్నారు, మహ్మద్ బాబుజాన్




జూనియర్ అసిస్టెంట్, మండల ప్రజా పరిషత్, కోరుట్ల.అత్యవసర పరిస్థితిలో బి పాజిటివ్ SDP ప్లేట్ లెట్స్ డొనేషన్ చేయడం జరిగిందని తెలిపారు.93 సార్లు రక్తదానం,ప్లేట్ లెట్స్ ,పాస్మా దానం చేసారని మహ్మద్ బాబుజాన్ తెలిపారు.

# నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేత...

**వివిఆర్ ఫౌండేషన్ చైర్మన్ వరికుప్పల వెంకట్ రాములు**




చింతపల్లి ,ప్రజా స్వేచ్ఛ...
చింతపల్లి మండలం కుర్మేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ముగ్గురు నిరుపేద విద్యార్థినులకు గురువారం వివిఆర్ ఫౌండేషన్ చైర్మన్ వరికుప్పల వెంకట్ రాములు యూనిఫామ్ స్కూల్ కొనుగోలు నిమిత్తం 6000/-ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు వివిఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడు ముందు ఉంటుందని అన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం పౌండేషన్ చైర్మన్ అభినందించారు. మునుముందు ఇలాంటి సేవ కార్యక్రమాలు మరెన్నో చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ అనంత రెడ్డి,చింతపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అలీ, నవతెలంగాణ రిపోర్టర్ జెల్ల నరసింహ, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

# బీసీ రిజర్వేషన్ 42 శాతం అమలుకు సకరించండి

**-ఖమ్మం లోని బీసీ భవన్ ని ప్రారంభించండి.**
**-మంత్రి తుమ్మల కి వినతి.**
**-నారాయణవరపు శ్రీనివాస్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు.**



సత్తుపల్లి ,ప్రజా స్వేచ్ఛ,...
ఖమ్మం నగరం రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42% రాజకీయ రిజర్వేషన్ల అమల కు సకరించాలని, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్,ఆధ్వర్యంలో రాష్ట్రప్రధాన కార్యదర్శిమోడేపల్లి కృష్ణమాచారి మరియు ఆ సంఘ నాయకులతో కలిసి శ్రీనివాస్ ఖమ్మం లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి వినతి పత్రని అందించారు. అనంతరం శ్రీనివాస్ మీడియా తో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్లో ప్రకటించిన విధంగా 42% రిజర్వేషన్లు అమలు చేయాలని తద్వార మాత్రమే బీసీ లకు నాయ్యం చేసిన వాళ్ళు అవుతారు అన్ని తెలిపారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం బీసీ లకు తీవ్ర అన్యాయం చేసింది అని,రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నమ్మి తెలంగాణ బీసీ ప్రజానీకం కాంగ్రెస్ పార్టీ పక్షాన నిలబడి అధికారంలో కి తీసుకువచ్చారు అని అయన గుర్తు చేశారు. ప్రతి మండలాన్ని యూనిట్ గా తీసుకొని 42% రిజర్వేషన్ లను అమలు చేయాలి అని వారు పేర్కొన్నారు. బీసీ రిజర్వేషనలను తేలకుండ నే హారిషరావు,కిషన్ రెడ్డి లు కంగారుపాడుతున్నారని, వాళ్ళు మేక తొల్లు కప్పుకున్న తోడేలు అన్ని ఆయన అన్నారు. ఈ కార్యాకమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు, ఖమ్మం నగర అధ్యక్షులు గద్దె వెంకటరామయ్య ప్రధాన కార్యదర్శి కేతనబోయిన నాగయ్య మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నలమాస సుగుణ కల్లూరు మండల ప్రధాన కార్యదర్శి మోడేపల్లి వెంకటాచారి, మండల నాయకులు ఎనుముల రాము యాదవ్, బయ్యారపు నరేంద్ర, లాయర్ చారి తదితరులు పాల్గొన్నారు..

# జుల్కల్ గ్రామానికి 21 అర్హులందరికీ ఇంద్రమ్మ ఇల్లులు మంజూరు

**గ్రామ సెక్రెటరీ శివకుమార్.**



సంగారెడ్డి జిల్లా,ప్రజా స్వేచ్ఛ...
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ఇంద్రమ్మ ఇల్లు పథకంలోఇందిరమ్మ ఇళ్ల మంజూర కార్యక్రమం కంది మండల జుల్కల్ గ్రామంలో మంజూర కార్యక్రమం జోరుగా కొనసాగుతుంది అని గ్రామ కార్యదర్శి శివకుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జుల్కల్ గ్రామానికి 21 అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లులు మంజూరు అయినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రజలు సకాలంలో ఇల్లు పూర్తి చేసుకుని ప్రభుత్వం అందిస్తున్న రూ.5 లక్షల ఆర్థిక సాయం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేదల సొంతింటి కల నెరవేరేచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం.



**మహేశ్వరం, ప్రజా స్వేచ్ఛ:** అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక వారోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహేశ్వరం లోని జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విభాగం, యాంటీ డ్రగ్ కమిటీ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ డాక్టర్. సంగి రమేశ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహేశ్వరం ఎస్. ఐ. మధుసూదన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత డ్రగ్స్ బారిన పడి వారి విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని ఆయన సూచించారు. అనంతరం ప్రిన్సిపల్ డాక్టర్ సంగి రమేశ్ గారు మాట్లాడుతూ.. డ్రగ్స్ పై యువతకు అవగాహనను కల్పించారు. డ్రగ్స్ గురించి వాటిని వాడితే వచ్చే పరిణామాల గురించి తమ పిల్లలకు, విద్యార్థులకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల బారిన పడకుండా ఉండాలని దీనివల్ల ఆరోగ్యం పాడవుతుందని, భవిష్యత్తు అంధకారమవుతుందని,విద్యార్థులకు సందేశాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో డ్రగ్స్ అవేర్ నెస్ నార్కోటిక్స్ బ్యూరో వారు చేపట్టిన వివిధ కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం విద్యార్థులకు నిర్వహించి పోటీ కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థులకు నార్కోటిక్స్ శాఖ వారు అందించిన బంగారు, వెండి, బ్రాంజ్ మెడల్స్ ను మరియు ప్రశంసా పత్రాలను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందించారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను అతిథులు ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు ప్రశంసించారు. ఇంచార్జి డాక్టర్ జాహెదా బేగం ఆధ్వర్యంలో విద్యార్థులు అద్యాపకులు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అందరూ కలిసి ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులు, అద్యాపకులు మహేశ్వరం డిగ్రీ కళాశాల నుండి మహేశ్వరం పోలీస్ స్టేషన్ వరకు ర్యాలిని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్. ఐ సతీష్, మండల విద్యాధికారి కస్నా నాయక్ ఐసిడిఎస్ మహేశ్వరం సూపర్వైజర్ సువర్ణ, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చందన, కో-ఆర్డినేటర్ డాక్టర్ ఇంతియాసుద్దీన్ ఫారూఖి , డాక్టర్ ఉపేంద్ర, డాక్టర్ గోపాల్, శ్రీదేవి, చిన్నోజి, నరేందర్ రెడ్డి ,కుమార్, రమేష్,సన్నీ పాల్గొన్నారు.

## అన్నారం దర్గా సెక్యూరిటీ గార్డు పై ఎంక్వైరీ.



**పర్వతగిరి,ప్రజా స్వేచ్ఛ...** అన్నారం దర్గాలో సెక్యూరిటీ గార్డుగా విధుల్లో ఉంటూ తైబజార్ టికెట్లను ఇస్తున్నాడనే ఆరోపణలపై విచారణను ఎదుర్కొంన్నారు. అన్నారం తై బజార్ టెండరర్ అయినటువంటి తన కోడలు భోజనానికి విరామం తీసుకుంటుండగా, తాను తాత్కాలికంగా మాత్రమే టికెట్ల అమ్మకం చేశానని పేర్కొన్నాడు.

తన కోడలి తరపున తాను అరగంట పాటు నిలబడి భక్తులకు టికెట్లను పంపిణీ చేశానని అన్నారు. సెక్యూరిటీ గార్డుగా ఉన్నప్పటికీ తై బజార్ విధులు నిర్వర్తిస్తున్నాడని కొంతమంది గ్రామస్తులు ఫిర్యాదు చేశారు.స్పందించిన అధికారులు డిఎండబ్ల్యూఎచ్ అధికారి గురువారం విచారణ చేశారు. సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నప్పుడు తై బజార్ పనిలో ఎందుకు ఉన్నావని ప్రశ్నించారు. సిబ్బంది పని తీరును హాజరు పట్టిక, దర్గా పరిసరాలను పరిశీలన చేసి విచారణ రిపోర్ట్ ను కలెక్టర్ కు అందజేస్తామని తెలిపారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



**మహేశ్వరం, ప్రజా స్వేచ్ఛ:** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు తెలంగాణ సీఎం ఎనుముల రేవంత్ రెడ్డికి చిన్న తుప్పుర గ్రామంలో పాలాభిషేకం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన రైతు భరోసా పథకం లో భాగంగా రైతుల అకౌంట్ల లో రైతు భరోసా డబ్బులు జమ చేయడం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి,కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరవు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, మండల సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఆదిల్, రమేష్, రవికుమార్, సతీష్, హరికృష్ణ, రాజు, అశోక్, రాజు, రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# బోనాలు షురూ






**తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి**

**-ప్రారంభమైన ఆషాఢమాసం**
**-తెలంగాణ సంస్కృతి, ఐక్యతకు ప్రతీక**
**-అమ్మవారి ఆశీస్సులతో**
**-రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుండాలి**
**-స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**
**-గోల్కొండలో తొలి బోనం సమర్పించిన స్పీకర్, మంత్రులు**

**సిటీబ్యూరో,ప్రజా స్వేచ్ఛ...** "బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, ఐక్యతకు ప్రతీక.. అమ్మవారి ఆశీర్వాదాలు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలి.. రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకెళ్లాలన్నదే ప్రభుత్వ లక్ష్యం.." అని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. ఆషాఢమాసం బోనాల ప్రారంభం నేపథ్యంలో గురువారం గోల్కొండలోని శ్రీజగదాంబ మహంకాళి అమ్మవారికి తొలి బోనం సమర్పించారు. స్పీకర్, మంత్రులు బోనం ఎత్తుకొని పట్టువస్త్రాలతో అమ్మవారి ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతర ం ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌తో కలిసి స్పీకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.. గోల్కొండ జగదాంబ అమ్మవారి అనుగ్రహం మనపై ఉండాలనీ, కొన్నేండ్ల నుంచి జంట నగరాల్లో వైభవంగా బోనాల సంప్రదాయం కొనసాగుతోందని అన్నారు. జంట నగరాల్లో నిర్వహించే బోనాల నిర్వహణకు రూ.20 కోట్లు సీఎం రేవంత్‌రెడ్డి ముందుగానే విడుదల చేశారని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. గోల్కొండ బోనాలకు ఎంతో ప్రాముఖ్యత, చరిత్ర ఉందన్నారు. జంట నగరాల్లో దారులన్నీ గోల్కొండ వైపే ఉన్నాయనీ, ప్రజలు తండోపతండాలుగా వస్తున్నారని అన్నారు. అలాగే ప్రజలకు పోలీసులు, అధికారులు పూర్తిస్థాయిలో సహకరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గతం కంటే మెరుగ్గా అన్ని ఏర్పాట్లూ చేసిందన్నారు. బోనాల నిర్వహణకు రూ.20 కోట్లు ఇచ్చిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. ఆషాఢ మాసంలో సంప్రదాయ రీతిలో గోల్కొండ జగదాంబ అమ్మవారికి తొలి బోనం సమర్పించడం.. అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ప్రభుత్వం ఈ బోనాల నిర్వహణకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చిందని తెలిపారు. నెలరోజుల పాటు జరిగే బోనాల ఉత్సవాల్లో ఎక్కడా ఎలాంటి సంఘటనలూ జరగకుండా పటిష్ట ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మెన్ నిరంజన్, దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, కమిషనర్ వెంకట్రావు, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, మాజీ ఎంపీ హనుమంతరావు, ఆలయ కమిటీ చైర్మెన్ చిట్టిబాబు, సభ్యులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యుత్తు అధికారుల నిర్లక్ష్యం వలన యాద్గారిపల్లి 8గంటలు అంధకారంలో ఉన్న గ్రామ ప్రజలు

**-సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు**



**మిర్యాలగూడ ,ప్రజా స్వేచ్ఛ..** మిర్యాలగూడ మండలం యాదగిరి పల్లి గ్రామం తడకమళ్ళకు పోయే రోడ్లో శుభోదయ ఫంక్షన్ హాల్ దగ్గర కుండ ట్రాన్స్ఫారం 11 కెవి వైరు తెగడం వలన రోడ్డు మీద పడి ఉన్నది దానిని గమనించిన ప్రజలు హెల్పర్ కు ఫోన్ చేసినాడు ట్రాన్స్ఫారం నుండి సుమారు 40 ఇండ్లలో కి కరెంటు పోతుంది ఈ విషయాన్ని లైన్మెన్ కు హెల్పర్ కు ఫోన్ చేసి చెప్పగా వారు స్పందించి వెంటనే వచ్చి రోడ్డు మీద పడ్డ వైర్ని పక్కకు జరిపి దానికి కలెక్షన్ ఇచ్చే సమయంలో హెల్పర్ వారి గ్రూపులో 10 నిమిషాలు విద్యుత్ పోతదని పెట్టినారు ఆ తర్వాత ఏఈ కి ఏడి కి లోకల్ హెల్పర్ ఫోన్ చేసి ఎల్ సి అడిగితే ఇప్పుడు ఇచ్చేది లేదు కరెంటు లేక పోతే వాళ్ళు ఏమైనా బ్రతకలేరా సాయంత్రం దాకా ఆగలేరా అని సాయంత్రం నాలుగు గంటల దాకా ఇవ్వనని చెప్పడం జరిగింది. అక్కడ నుండి పోయే సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు హెల్పర్ దగ్గర నుండి సెల్ ఫోను తీసుకొని ఏడి తో మాట్లాడినాడు ఏడి నేను ఆలోచిస్తా కరెంట్ ఇప్పిస్తానని చెప్పినాడు అక్కడ ఎలపర్ గంట సేపు వెయిటింగ్ చేసి అక్కడి నుంచి వెళ్ళిపోయి సాయంత్రం సాయంత్రం వస్తానని చెప్పి వెళ్లిపోయినాడు ఇప్పుడు సాయంత్రం నాలుగు 30 నిమిషాలు కావస్తున్నా ఇప్పటివరకు ఆ ట్రాన్స్ఫారం దగ్గరికి ఎవరు కూడా రాలేదు ఆ వైరు తెగి రోడ్డు మీద పడి ఉన్నది. అని వారన్నారు ఆ ట్రాన్స్ఫారం మీద 40 మీటర్ల కలెక్షన్ ఉన్నా కూడా ఏఈ మరియు ఏడీ స్పందించకపోవడం పేద ప్రజల పట్ల నిర్లక్ష్యంగా కొట్టొస్తుంది వారన్నారు గతంలో ఏచిన్న ప్రాబ్లం వచ్చినా కూడా ఎల్సి ఇచ్చి వెంటనే స్పందించి ప్రజలకు సహాయ సహకారాలు చేసే వారిని వారన్నారు. ఇవాళ కరెంట్ అధికారులకు ప్రజలకంటే మిల్లర్ల యాజమాన్యం మీద.మక్కువ జూపుతూ పేద ప్రజలను విస్మరిస్తున్నారని వారన్నారు ఇప్పటికైనా కరెంటు అధికారులు స్పందించి పేద ప్రజలు కు ఎలాంటి ఆపద వచ్చినా యుద్ధ ప్రాతిపదిక పైన పని చేసి పెట్టాలని వారన్నారు. మిల్లర్లకు ఒక గంట పోతేనే విద్యుత్ అధికారులు స్పందించి ఎక్కడ పోయినది దాని విషయాన్ని తెలుసుకొని కరెంటును వారికి అందుబాటులోకి తెస్తారని అదే పేద ప్రజలు ఉదయం 9గంటల నుండి సాయంత్రం నాలుగున్నర గంటల వరకు కరెంటు గురించి పై అధికారులకు చెప్పినా కూడా ఇప్పటివరకు స్పందన లేకపోవడం చాలా విచారకరమని వారన్నారు. ఆయన వెంట గోలి అంజి, కొండ సంజీవ్, సాయిలు, తదితరులు ఉన్నారు.

## వినయ, వివేక, వికాసంతో విద్యనభ్యసించాలి

**ప్రభుత్వ విద్యకు పట్టాభిషేకం చేద్దాం**



**యాదాద్రి భువనగిరి జిల్లా, ప్రజా స్వేచ్ఛ...** గురువారం రోజున జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల చౌటుప్పలలో 1978 -79 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు 2024-25 విద్యా సంవత్సరంలో అత్యద్భుత ప్రతిభను పదవ మరియు తొమ్మిదవ తరగతిలో ప్రదర్శించిన విద్యార్థులకు విద్యా, వికాస పురస్కారాలతో పాటు నగదు పురస్కారం ను ఆంగ్ల భాష విద్వాంసులు మరియు విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి ఎం.ఎస్. కృష్ణమూర్తి చేతుల మీదుగా అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన కృష్ణమూర్తి మాట్లాడుతూ... విద్యార్థులు వినయ ,వివేక, వికాసంతో విద్యనభ్యసించి సౌశీల్యమును పెంపొందించుకోవాలని అన్నారు. ప్రభుత్వ విద్యకు పట్టాభిషేకం చేయడం కొరకు పిల్లల తల్లిదండ్రులు మరియు సేవా దృక్పథం కలిగిన పూర్వ విద్యార్థులు కృషి చేయాలని అన్నారు. జ్ఞానము వెనుక పరిగెత్తితే విజయం తనంతట తాను మీ దరి చేరుతుందని విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. ఈ ఈ విద్యా వికాస పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమనకు పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కర్నే శివకుమార్ సభాధ్యక్షత వహించారు. ఈ సభలో శివకుమార్ మాట్లాడుతూ... మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యుత్తమ విద్యను అందించడానికి కృషి చేస్తున్నామని, అదేవిధంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుటకు డిజిటల్ విద్యా విధానములో విద్య ను విద్యార్థులకు అందిస్తున్నామని పేర్కొన్నారు . బడుగు రామస్వామి కమలమ్మ ఫౌండేషన్ చైర్మన్ మరియు పాఠశాల పూర్వ విద్యార్థి శ్రీరాములు మాట్లాడుతూ... విశ్లేషణాత్మక నైపుణ్యాలు, నిర్ణయాత్మక ఆలోచనలు, నవ కల్పనలు రూపుదిద్దుకోవడానికి కృత్రిమ మేధస్సు కన్నా మానవ మేధస్సును విద్యార్థులు పెంపొందించుకోవాలని గురువుల ఎడల పూజ్య భావమును కలిగి ఉండాలని విద్యార్థులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కళ్లెం అంజిరెడ్డి,కర్నాటి సత్యనారాయణ గౌడ్,చింతల కరుణాకర్ రెడ్డి, బొబ్బిల్ల వెంకటేశ్వర కుమార్, అంబటి ప్రమీల, లలిత, దొమ్మాటియాదగిరి రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.2024-25 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో అత్యద్భుత ప్రతిభ కనబరిచిన బొమ్మ గోని రామ్ చరణ్ కు"సిద్ధార్థి"పురస్కారంతో పాటు నగదు పారితోషికము, పదవ తరగతి వార్షిక పరీక్షలో బాలికల విభాగములో ఆంగ్లములో అత్యద్భుత ప్రతిభ కనబరిచిన చేకూరి ఐశ్వర్య కు శ్రీ విద్యా పురస్కారమును, మరియు నగదు పారితోషికము మరియు బడుగు రామస్వామి కమలమ్మ వికాస పురస్కారమును తొమ్మిదవ తరగతి వార్షిక పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించిన షేక్ అఫ్రీన్ కు నగదు పారితోషికమును అందజేస్తూ అభినందించడం జరిగినది.

## బిజినెస్

# మళ్లీ తగ్గిన బంగారం, వెండి ధరలు



బంగారం, వెండి ప్రియులకు శుభవార్త వచ్చేసింది. జూన్ 26న 2025న వీటి ధరలు ఒక్కసారిగా తగ్గాయి ఈ నేపథ్యంలో గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం జూన్ 26, 2025న ఉదయం 6.30 గంటల నాటికి బంగారం ధర గత రోజుతో పోల్చితే రూ. 270 తగ్గింది. ఇది బంగారాన్ని కొనాలనుకునే వారికి మంచి ఛాన్స్ అని చెప్పవచ్చు. ఈ క్రమంలో హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.98,940కి చేరుకుంది. 22 క్యారెట్ల బంగారం ధర రూ.90,690గా చేరింది.

**వెండి ధరలు ఎంతకు చేరాయంటే..**

ఇటీవల బంగారంతో పాటు వెండి ధరలు కూడా తగ్గడం ప్రారంభమైంది. ఇదే క్రమంలో, ఢిల్లీలో వెండి ధరలు కిలోకు రూ. 1000 తగ్గి, ప్రస్తుతం రూ. 1,07,800కి చేరాయి. అలాగే, దేశంలోని ఇతర ప్రధాన నగరాల్లో కూడా వీటి ధరలు తగ్గిపోయాయి. హైదరాబాద్, వరంగల్, తిరుపతి, విజయవాడ వంటి ప్రాంతాలలో కూడా కిలో వెండి ధరలు రూ. 1,000 తగ్గి, రూ. 1,17,900కి చేరుకున్నాయి. ఇదే సమయంలో చెన్నై, కేరళ ప్రాంతాలలో కూడా వెండి ధరలు రూ. 1,17,900కు చేరాయి. దీంతోపాటు ఇతర ప్రధాన నగరాలైన నాసిక్, నోయిడా, మైసూర్, నాగ్‌పూర్, పాట్నా, సూరత్, జైపూర్, ముంబైలో కూడా వెండి ధరలు తగ్గి, రూ. 1,07,900 స్థాయికి చేరుకున్నాయి.

**ప్రపంచవ్యాప్తంగా ఎలా ఉందంటే..**

ప్రపంచ ఆర్థిక మార్కెట్లలో అనిశ్చితి పెరిగిన నేపథ్యంలో బంగారం ధర బుధవారం 3,320 డాలర్ల స్థాయికి చేరింది. ఇది ఆగష్టు 1.3% పడిపోయిన తరువాత మళ్లీ స్థిరంగా ఉందని నిపుణులు అంటున్నారు. ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల తగ్గింపులపై అంచనాలు పెరగడంతోపాటు ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కూడా వీటి ధరల నియంత్రణకు కారణమైంది. ఇరాన్ అణు ప్రణాళికపై యూఎస్ జరిపిన దాడుల కారణంగా ఇరాన్ ప్రోగ్రామ్ కొన్ని నెలలు ఆలస్యం అయిందని అమెరికన్ ఇంటెలిజెన్స్ నివేదిక వెల్లడించింది. దీంతో ఆర్థిక పరిస్థితులపై అనిశ్చితి కొనసాగుతోంది. అంతేకాదు, జూన్‌లో యూఎస్ వినియోగదారుల విశ్వాసం అనూహ్యంగా పడిపోయింది. దీంతో వడ్డీ రేట్లు తగ్గిపోవడంపై అంచనాలు మరింత పెరిగాయి.

## అన్ని విషయాల్లోనూ ఈవీలే టాప్.. బ్యాటరీ విషయంలో తగ్గేదేలే..!



వాహన మార్కెట్లో ఎలక్ట్రిక్ వాహనాలు కొత్తవిగా ఉన్నాయి. అయితే ఈ వాహనాల సగటు జీవితకాలం గురించి కొనుగోలుదారులు ఆలోచనలు చేస్తున్నారు. అయితే ఐసీఈ ఇంజిన్‌తో నడిచే కారుకు సంబంధించిన సగటు జీవితకాలాన్ని సులభంగా నిర్ధారించగలిగినప్పటికీ చాలా మందికి ఈవీల జీవితకాలాన్ని అంచనా వేయడం కష్టంగా ఉంటుంది. అయితే ఒక అధ్యయనం ప్రకారం ఎలక్ట్రిక్ వాహనాలు వాస్తవానికి శిలాజ ఇంధనంతో నడిచే వాహనానికి సంబంధించిన జీవితకాలాన్ని అధిగమిస్తాయని పేర్కొంది. యూకేకు చెందిన వాహన టెలిమాటిక్స్ అందించే జియోటాబ్ అనే కంపెనీ చాలా ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీలు కనీస వార్షిక క్షీణతతో 20 సంవత్సరాలు పని చేస్తాయని పేర్కొంది. ఈవీ బ్యాటరీ మొత్తం జీవితకాలం అనేక దేశాలలో సగటు కారు వయస్సు కంటే ఐదు నుంచి ఆరు సంవత్సరాలు ఎక్కువగా ఉంటుందని పేర్కొంది. భారతదేశంలో వాహన జీవిత కాలం 15 సంవత్సరాలుగా ఉంటుంది. అయితే ఈవీ వాహనాల జీవిత కాలంలో దాని కంటే ఎక్కువ ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఈ అధ్యయనం ప్రకారం ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీ క్షీణత దాదాపుగా సమస్య కాదని తేలింది. ఆధునిక ఎలక్ట్రిక్ వాహనం బ్యాటరీ సగటున ప్రతి సంవత్సరం 1.8 శాతం క్షీణిస్తుందని, దీని ఫలితంగా చాలా ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీలు 20 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం పనిచేస్తాయని కూడా పేర్కొంది. ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీలు రెండు సంవత్సరాల కంటే ఎక్కువ కాలం ఉండవని నమ్మే మెజారిటీ ప్రజల భావనకు వ్యతిరేకంగా ఈ పరిశోధన ఉంది. ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీ క్షీణత అనేది ఒక సరళ ప్రక్రియ కాదు. ఇది బహుళ అంశాలపై ఆధారపడి ఉంటుంది. ఉష్ణోగ్రత, స్థానం, డ్రైవింగ్ విధానం, ఛార్జింగ్ టెక్నాలజీ, ఛార్జింగ్ ఫ్రీక్వెన్సీ బ్యాటరీ జీవితకాలంపై ప్రభావం చూపుతాయి.

## ఫోన్‌పే, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ కో బ్రాండెడ్ క్రెడిట్ కార్డు ఆవిష్కరణ

హైదరాబాద్

హెచ్‌డిఎఫ్‌సి భాగస్వామ్యంతో ఫోన్‌పే కో బ్రాండెడ్ క్రెడిట్ కార్డును ఆవిష్కరించింది. దీంతో ముఖ్యంగా ఫోన్‌పే ప్లాట్‌ఫామ్‌లో యుపిఐ పేమెంట్లు చేసే యూజర్లకు ప్రయోజనాలు అందించేలా తీర్చిదిద్దినట్లు ఆ సంస్థ పేర్కొంది. అల్టిమో, యునో వేరియంట్లలో వచ్చిన ఈ కార్డ్‌లు రీఛార్జ్, బిల్లు పేమెంట్లు, ప్రయాణం, ఆన్‌లైన్ షాపింగ్, కిరాణా సామగ్రి, క్యాబ్‌లు వంటి ప్రముఖ కేటగిరీల్లో చేసే పేమెంట్లపై రివార్డ్‌లను అందిస్తాయని ఫోన్‌పే ప్రతినిధి సోనిక చంద్ర తెలిపారు.

HDFC BANK

## స్పోర్ట్స్

# టెస్ట్ ర్యాంకింగ్స్‌లో టాప్-10లో నలుగురు టీమిండియా ఆటగాళ్లు! ఎవరెవరంటే..?



టెస్ట్ కొత్త ర్యాంకింగ్స్‌ను ఐసీసీ ప్రకటించింది. ఈ సారి టీమిండియా నుంచి నలుగురు ఆటగాళ్లు టాప్-10లో చోటు దక్కించుకున్నారు. బ్యాట్స్‌మెన్ జాబితాలో ఇద్దరు కనిపిస్తే, బౌలర్ల జాబితాలో ఒకరు చోటు దక్కించుకున్నారు. ఆల్ రౌండర్ల జాబితాలో టీమిండియా ప్లేయర్ నంబర్ వన్ ప్లేస్‌లో ఉండటం విశేషం. మరి ఆ ప్లేయర్లు ఎవరో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం..ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్న బౌలర్ టీమిండియా ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా. హెడింగ్లీలో ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టెస్టులో 5 వికెట్లు తీసిన బుమ్రా 907 పాయింట్లతో అగ్రస్థానాన్ని నిలుపుకున్నాడు. బుమ్రా తప్ప, టీం ఇండియా నుంచి మరే ఇతర బౌలర్ కూడా బౌలర్ల జాబితాలో టాప్ టెన్‌లో చోటు దక్కించుకోలేదు.ఐసీసీ టెస్ట్ బ్యాట్స్‌మెన్ జాబితాలో టీమిండియా యువ బ్యాట్స్‌మన్ యశస్వి జైస్వాల్ 4వ స్థానంలో ఉన్నాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో 101 పరుగులతో అద్భుతమైన సెంచరీ చేసిన జైస్వాల్ ఇప్పుడు 851 పాయింట్లతో 4వ స్థానంలో ఉన్నాడు.ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ సెంచరీలు చేసిన రిషభ్ పంత్ 801 పాయింట్లతో టెస్ట్ బ్యాట్స్‌మెన్ జాబితాలో 7వ స్థానానికి ఎగబాకాడు. ఇది భారత వికెట్ కీపర్ సాధించిన అత్యుత్తమ స్థానం. అంటే.. టీమిండియా నుండి ఏ వికెట్ కీపర్ కూడా టెస్ట్ ర్యాంకింగ్స్‌లో 800 పాయింట్లకు పైగా సాధించలేదు. ఇప్పుడు పంత్ 801 రేటింగ్‌తో ఏడో స్థానంలో నిలిచాడు.ఐసీసీ టెస్ట్ ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్‌లో రవీంద్ర జడేజా కూడా అగ్రస్థానంలో ఉన్నాడు. 376 పాయింట్లతో జడేజా గత కొన్ని నెలలుగా అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. ఇంగ్లాండ్‌తో జరిగే మిగిలిన మ్యాచ్‌లలో అతను బాగా రాణిస్తే, అతని రేటింగ్ 400 దాటే అవకాశం ఉంది.


# నిస్సంక శతక జోరు.. లంకకు ఆధిక్యం

**కొలంబో**

తొలి టెస్టులో ఆశించిన స్థాయిలో రాణించనప్పటికీ బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో ఆతిథ్య శ్రీలంక.. బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్‌లోనూ అంచనాలకు మించి రాణిస్తున్నది. తొలి ఇన్నింగ్స్‌లో బంగ్లాదేశ్‌ను 247 పరుగులకే ఆలౌట్ చేసిన లంకేయులు.. ఆ తర్వాత బ్యాటింగ్ చేస్తూ రెండో రోజు ఆట ముగిసే సమయానికి 2 వికెట్ల నష్టానికి 290 రన్స్ చేశారు.ప్రస్తుతం ఆ జట్టు 43 పరుగుల ఆధిక్యంలో ఉంది. లంక ఓపెనర్ పతుమ్ నిస్సంక (146 నాటౌట్) వరుసగా రెండో టెస్టులోనూ శతకం చేసి సత్తాచాటాడు. దినేశ్ చండిమాల్ (93) తృటిలో సెంచరీ చేజార్చుకున్నాడు. ఈ ఇద్దరూ రెండో వికెట్‌కు 202 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఇదిలాఉండగా ఓవర్ నైట్ స్కోరు 220/8తో రెండో రోజు ఆట ఆరంభించిన బంగ్లా.. మరో 27 రన్స్ మాత్రమే జతచేసి ఆలౌట్ అయింది.



## ఆరోజు ఆస్ట్రేలియా మా కలల్ని కూల్చింది.. ప్రతీకారం తీర్చుకున్నామిలా..!



పొట్టి క్రికెట్, టెస్టులకు వీడ్కోలు పలికిన రోహిత్ శర్మ రెండేళ్ల క్రితం వన్డే వరల్డ్ కప్ ఫైనల్ ఓటమి తనను ఎంతో బాధించిందని అన్నాడు. సొంతగడ్డపై విశ్వవిజేతగా నిలవాలనుకున్న తమ కలల్ని ఆస్ట్రేలియా కల్లలు చేసిందని.. ఆ ఓటమికి టీ20 వరల్డ్ కప్‌లో ప్రతీకారం తీర్చుకున్నామని హిట్‌మ్యాన్ చెప్పాడు. ఐసీసీ టోర్నమెంట్లలో వరుసగా రెండో ఫైనల్ చేరిన భారత జట్టు.. వెస్టిండీస్ గడ్డపై ఆసీస్ గోడను బద్దలు కొట్టిన తీరును రోహిత్ వివరించాడు.వన్డే వరల్డ్ కప్ ఫైనల్లో మాకు ఆస్ట్రేలియా షాకిచ్చింది. అహ్మదాబాద్ వేదికగా నవంబర్ 19న జరిగిన టైటిల్ పోరులో ఆసీస్ మా కలల్ని కూల్చింది. ఆ ఓటమిని జీర్ణించుకోలేకపోయాం. అందుకే ఆ జట్టుకు మేము రిటర్న్ గిఫ్ట్‌గా అంతే బాధను ఇవ్వాలనుకున్నాం. ఇదే విషయమై తరచూ డ్రెస్సింగ్ రూమ్‌లో మాట్లాడుకునేవాళ్లం. టీ20 వరల్డ్ కప్‌లో ఆసీస్‌పై ప్రతీకార విజయం సాధించాలనుకున్నాం. మా చివరి సూపర్ 8 మ్యాచ్‌లో సమిష్టిగా చెలరేగాం.. కంగారూలను పొట్టి ప్రపంచ కప్ నుంచి నిష్క్రమించింది' అని హిట్‌మ్యాన్ వెల్లడించాడు. ఈ మ్యాచ్‌లో రోహిత్ కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు.

**ఆసీస్ విజయానంతరం విచారంలో రోహిత్**

బలమైన పేస్ దళాన్ని ఉతికేస్తూ 92 పరుగులతో రాణించిన అతడు జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. అనంతరం సెమీఫైనల్లో ఇంగ్లండ్‌ను మట్టికరిపించి ఫైనల్‌కు దూసుకెళ్లిన రోహిత్ సేన కప్‌ను ఎగరేసుకుపోయింది. ఉత్కంఠ రేపిన టైటిల్ పోరులో విరాట్ కోహ్లీ అర్ధ శతకంతో మెరవగా.. జస్ప్రీత్ బుమ్రా సంచలన బౌలింగ్‌తో రాణించాడు.

177 పరుగుల ఛేదనలో హెన్రిచ్ క్లాసెన్ అర్ధ శతకంతో దక్షిణాఫ్రికా గెలుపు దిశగా దూసుకెళ్తున్న వేళ బుమ్రా మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. కాసేపటికే పాండ్యా ఓవర్లో డేవిడ్ మిల్లర్ ఆడిన బంతిని బౌండరీ లైన్ వద్ద సూర్యకుమార్ యాదవ్ అద్భుత రీతిలో అందుకున్నాడు. అంతే.. సఫారీలకు మరోసారి నిరాశే మిగలగా రెండోసారి టీమిండియా పొట్టి కప్‌ను ముద్దాడింది.




## ‘బిచ్చగాడు 3’ విడుదల ఎప్పుడో చెప్పిన విజయ్ ఆంటోనీ

తమిళ నటుడు విజయ్ ఆంటోనీ ప్రధానపాత్రలో తెరకెక్కిన చిత్రం ‘మార్గన్’ . క్రైమ్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమాకు లియో జాన్ పాల్ దర్శకత్వం వహిస్తుండగా.. విజయ్ ఆంటోనీ ఫిలింస్ కార్పొరేషన్ బ్యానర్‌పై మీరా విజయ్ ఆంటోనీ నిర్మిస్తుంది. ఈ చిత్రం జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమాను తెలుగులో సురేష్ ప్రొడక్షన్ విడుదల చేయబోతుంది. ఈ సందర్భంగా తెలుగు మీడియాతో ముచ్చాటించాడు విజయ్. మంచి కంటెంట్ ఉన్న సినిమాలను తెలుగు ప్రేక్షకులు ఎప్పుడు ఆదరిస్తారని విజయ్ తెలిపాడు. బిచ్చగాడు సినిమా హిట్ అయినట్లుగానే మార్గన్ సినిమా కూడా తెలుగులో మంచి విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందన్నారు విజయ్.అయితే ఈ మీట్‌లో మీడియా అడుగుతూ.. మీ దర్శకత్వంలో సినిమా ఎప్పుడు వస్తుందని అడుగగా.. విజయ్ సమాధానమిస్తూ.. ప్రస్తుతం నేను బిచ్చగాడు 3 సినిమాను తెరకెక్కిస్తున్నాను. 2027లో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఫస్ట్ రెండు పార్టుల కంటే భిన్నంగా ఈ సినిమా ఉండబోతుందని విజయ్ చెప్పుకోచ్చాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఒక సైకో స్విమ్మర్ అమ్మాయిలకు ఒక వింత డ్రగ్‌ను ఇచ్చి హత్య చేస్తుంటాడు. ఈ డ్రగ్ ప్రభావం వల్ల వారి భాదితుల శరీరాలు నల్లగా మారి ప్రాణాలు కోల్పోతాయి. అయితే ఈ కేసును దర్యాప్తు చేసే పోలీస్ అధికారి పాత్రలో విజయ్ ఆంటోనీ కనిపించనున్నారు. దర్యాప్తులో భాగంగా అతను కూడా ఈ డ్రగ్ బారిన పడి, అతని శరీరంలో సగం నల్లగా మారడం ట్రైలర్‌లో హైలైట్‌గా నిలిచింది. ఈ హత్యల వెనుక ఉన్న అసలు కారణం ఏమిటి, హంతకుడిని విజయ్ ఆంటోనీ ఎలా పట్టుకుంటాడనేది సినిమా ప్రధాన కథాంశం. ఈ సినిమాలో విజయ్ ఆంటోనీ మేనల్లుడు అజయ్ దిశాన్ విలన్‌గా నటించబోతున్నట్లు సమాచారం. ఈ సినిమా తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.

## కౌంట్‌డౌన్ షురూ.. రోజుల్లో వార్ 2..

### కొత్త పోస్టర్ రిలీజ్

బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్, టాలీవుడ్ స్టార్ ఎన్టీఆర్ కలిసి నటిస్తున్న భారీ స్పై థ్రిల్లర్ చిత్రం ‘వార్ 2’. ఈ సినిమా కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 2019లో హృతిక్ నటించిన బ్లాక్‌బస్టర్ స్పై థ్రిల్లర్ ‘వార్’కు ఇది సీక్వెల్‌గా రాబోతుంది. ఈ సినిమాలో హృతిక్ మరోసారి రా ఏజెంట్ మేజర్ కబీర్ ధాలివాల్ పాత్రలో కనిపించనుండగా, ఎన్టీఆర్ ఈ ఫ్రాంచైజీలో ప్రతినాయకుడి పాత్రలో నటిస్తున్నారు. ఆగష్టు 14న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ప్రమోషన్స్ షురూ చేసింది చిత్రయూనిట్. అయితే ఈ సినిమా విడుదలకు ఇంకా 50 రోజులు ఉందని తెలుపుతూ.. కౌంట్‌డౌన్ పోస్టర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. తాజాగా ఈ పోస్టర్‌ను ఎక్స్ వేదికగా పంచుకున్నాడు నటుడు ఎన్టీఆర్







## సిద్ధార్థ్ 3 BHKట్రైలర్ విడుదల

తమిళ నటుడు సిద్ధార్థ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 3 BHK. ఈ సినిమాకు శ్రీ గణేష్ దర్శకత్వం వహిస్తుండగా.. శరత్‌కుమార్, దేవయాని, యోగిబాబు, మీతా రఘునాథ్, చైత్ర వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. జులై 4న ప్రేక్షకుల ముందుకు ఈ సినిమా రాబోతుండగా.. అరుణ్ విశ్వ నిర్మించిన ఈ సినిమా తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో విడుదలవుతోంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ ట్రైలర్ చూస్తుంటే.. ఒక మధ్యతరగతి కుటుంబం సొంత ఇల్లు కొనడానికి పడే పాట్లను, వారి కలలను ఆవిష్కరించే భావోద్వేగభరితమైన కుటుంబ డ్రామాగా రాబోతుందని తెలుస్తుంది. ఆసక్తికరంగా సాగిన ఈ ట్రైలర్ ప్రస్తుతం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది.

## అఖిల్ ‘లెనిన్’.. శ్రీలీల ప్లేస్‌లో భాగ్యశ్రీ భోర్సే.!

టాలీవుడ్ యువ హీరో అక్కినేని వారసుడు అఖిల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ‘లెనిన్’. ఈ సినిమాకు మురళీ కిషోర్ అబ్బూరి దర్శకత్వం వహిస్తుండగా, అఖిల్ సొంత నిర్మాణ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్‌తో పాటు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లపై అక్కినేని నాగార్జున, నాగ వంశీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన టైటిల్ గ్లింప్స్ గ్రామీణ నేపథ్యంలో ఆకట్టుకుంది. అయితే, ఈ సినిమా నుంచి శ్రీలీల తప్పుకున్నట్లు వార్తలు వైరల్ అయిన విషయం తెలిసిందే. హిందీ, తమిళ సినిమాల కోసం డేట్స్ కేటాయించడం కష్టంగా మారడంతో ఈ ప్రాజెక్ట్ నుంచి శ్రీలీల తప్పుకోవాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇదిలావుంటే తాజాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి కొత్త కథానాయిక పేరు వినిపిస్తుంది. మిస్టర్ బచ్చన్ సినిమాతో ఎంట్రీ ఇచ్చిన భామ భాగ్యశ్రీ భోర్సే లెనిన్ సినిమాలో కథానాయికగా





## రజనీకాంత్ కూలీ నుంచి ‘చికిటు’ పాట విడుదల

సూపర్‌స్టార్ రజనీకాంత్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ‘కూలీ’ . లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రాబోతున్న ఈ సినిమాలో అమీర్ ఖాన్, నాగార్జున, ఉపేంద్ర, శ్రుతిహాసన్, సత్యరాజ్, సౌబిన్ షాహిర్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఆగస్టు 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మూవీ ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు మేకర్స్. ఇందులో భాగంగా.. మొదటి పాట ‘చికిటు’ పాటను విడుదల చేశారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించిన ఈ పాటలో రజనీకాంత్‌తో పాటు అనిరుధ్, టి. రాజేందర్ కూడా డ్యాన్స్‌తో అలరించారు. ఈ పాట విడుదలైన కొద్ది గంటల్లోనే మిలియన్ల వ్యూస్‌ను సొంతం చేసుకుని ట్రెండింగ్‌లో నిలిచింది. ఈ పాట తమిళంతో పాటు తెలుగు, హిందీ భాషల్లో కూడా అందుబాటులో ఉంది.




Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492